నగరనిజం
తెలుగు దినపత్రికలో పనిచేయుటకు విలేకరులు కావలెను ఆసక్తి ఉన్నవారు ఈ క్రింది నెంబర్ ఫోన్‌కి చేయగలరు : ☎8247467562
Email Id : nagaranijam@gmail.com
Website : www.nagaranijam.com

# నగరనిజం

www.nagaranijam.com | అక్షరనిజం నగరనిజం | తెలుగు దిన పత్రిక

NN NEWS నగరనిజం

సంపుటి : 12 | సంచిక : 350 | రంగారెడ్డి | ఎడిటర్ : ఏలె. పురుషోత్తం | 9 ఆదివారం,మార్చి,2025 | పేజీలు : 4+ | ₹ 3

Published From Rangareddy,Circulated by Hyderabad, Nalgonda, Khammam, Karimnagar, Warangal, Mahaboobnagar, Medak, Nizamabad, Adilabad

## అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య శిబిరం



బి.ఎన్. రెడ్డి నగర్/నగర నిజం : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, బి.ఎన్. రెడ్డి నగర్ డివిజన్‌లోని సాహెబ్‌నగర్ లో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. గద్దె విజయ్ నేత (బి.ఎన్. రెడ్డి టిడిపి కాంటెస్టెడ్ కార్పొరేటర్ మరియు సామాజిక కార్యకర్త) ఆధ్వర్యంలో, ముత్తూట్ ఎం. జార్జ్ ఫౌండేషన్ సంస్థ హైదరాబాద్ వారి సహకారంతో జరిగిందినీ తెలిపారు. ఈ కార్యక్రమానికి పద్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అనేక మంది మహిళలు ఈ శిబిరంలో పాల్గొని వైద్య సదుపాయాలను వినియోగించుకున్నారు. అనంతరం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మహిళా మణులను శాలువాలతో సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా గద్దె విజయ్ నేత మాట్లాడుతూ, "సమాజంలో మహిళల స్థాయిని మరింత పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలు అవసరం. మహిళల ఆరోగ్య పరిరక్షణకు, సాధికారతకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి" అని తెలిపారు. అంతేకాకుండా అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పద్మ , అరుణ, లావణ్య, కృష్ణవేణి, సంయుక్త, స్వప్న, రజిత, వరలక్ష్మి, సునీత, పుష్ప, తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలి

• ఎస్టీయూ అధ్యక్షులు పర్వత్ రెడ్డి



నాగర్ కర్నూల్ జిల్లా మార్చి 8 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రము) స్టేట్ టీచర్స్ యూనియన్ (ఎస్టీయూ ) నాగర్ కర్నూల్ జిల్లా శాఖ జిల్లా కేంద్రంలోని ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రథమ కార్యవర్గ సమావేశానికి సంఘం మురళి అధ్యక్షత వహించగా రాష్ట్ర అధ్యక్షులు యం పర్వత్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సమావేశంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కొత్త శ్రీధర్ రావు సంఘ కార్యకలాపాల నివేదికను ప్రవేశపెట్టగా సభ్యులు ఆమోదించిన అనంతరం పర్వత్ రెడ్డి ప్రసంగించారు. వారు మాట్లాడుతూ నిన్న ఉప ముఖ్యమంత్రి హామీ మేరకు వెంటనే ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను విడుదల చేయాలని, బకాయి డీఏలను ప్రకటించి, పిఆర్సి నివేదికను తెప్పించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా 2008 డీఎస్సీలో సెలెక్ట్ అయి ఇటీవల ఉపాధ్యాయ వృత్తిలో చేరిన ఉపాధ్యాయులను సంఘంలోకి ఆహ్వానించి వారిని సన్మానించనైనది. ఈ సమావేశంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు వడ్డే హనుమంత్ రెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు పోకల సతీష్, అదరపు ప్రధాన కార్యదర్శి ఈశ్వర్, రాష్ట్ర కార్యదర్శులు లక్ష్మారావు, రమేశ్ కన్వీనర్స్ అనిల్ కుమార్ రెడ్డి , ప్రభాకర్, రఘురాం రెడ్డి, జమీల్ అహ్మద్, వరప్రసాద్, మరియు మధుసూదన్ రెడ్డి, బాలస్వామి, కర్ణాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు వివిధ మండలాల అధ్యక్ష కార్యదర్శులు పాల్గొన్నారు.

## మహిళల హక్కులను కాపాడాలి

• గ్రామమహిళ సమైక్య అధ్యక్షురాలు చిట్టెమ్మ



కొల్లాపూర్ మార్చి 8 (నగరనిజం ప్రతినిధి ఎర్రం నాగేంద్రం) సమాజంలో మహిళలకు గౌరవించినప్పుడే సమాజం మారుతుందని గ్రామ మహిళా సంఘం అధ్యక్షురాలు ఈ స్కూల్ చైర్మన్ చిట్టెమ్మ అన్నారు పానగల్ మండలం పరిధిలోని తెల్ల రాళ్లపల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి అధ్యక్షతన మహిళా అంతర్జాతీయ దినోత్సవం ఆ గ్రామంలో ఘనంగా నిర్వహించారు ముందుగా సావిత్రి పూలే చిత్రపటాని మాలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం జరిగిన సభలో ఆగ్రామ మహిళా సమాఖ్య అధ్యక్షురాలు చిట్టెమ్మ మాజీ సర్పంచ్ శాంతమ్మ ప్రధాన ఉపాధ్యాయురాలు అరుణ చైతన్య నాగమణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... సావిత్రి బాయ్ పూలే ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని వారున్నారు కేంద్ర ప్రభుత్వాలు మహిళలకు రక్షణ కల్పించాలని 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని అన్ని రంగాల్లో మహిళలకు అవకాశం కల్పించాలని వారు ఉన్నారు మహిళలకు50 చట్టసభలో రిజర్వేషన్ కల్పించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు మహిళలకు రక్షణ కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా మహిళా ప్రజాప్రతినిధులకు ప్రభుత్వ ఉద్యోగస్తులకు మహిళలకు ఘనంగా సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి కురుమన్న గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏం బాల్య నాయక్ కురుమన్న ఐద్వా మహిళా నాయకురాలు అంగన్వాడి కార్యకర్తలు చిట్టెమ్మ ఆశ కార్యకర్త చంద్రమ్మ పాల్గొన్నారు. మహిళా ప్రజాప్రతినిధులకు ఉపాధ్యాయురాలు ఉపాధ్యాయురాలు సన్మానం చేస్తున్న మహిళలు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న గ్రామం మహిళా అధ్యక్షురాలు చిట్టెమ్మ ఉపాధ్యాయులు దృశ్యం

## 11న ప్రథమ వార్షిక ఆరాధన గురుపూజ మహోత్సవం



నారాయణపేట, మార్చి 8, ( నగర నిజం): నెల 11న నారాయణపేట జిల్లాలోని మరికల్ మండల కేంద్రంలో శ్రీ శివరామ దీక్షిత ఆచార్య గురు పూజ పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ హనీమి రెడ్డి ప్రభులవారి ప్రథమ వార్షిక ఆరాధన గురుపూజ మహోత్సవం కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు శనివారం భక్తులు తెలిపారు. శ్రీవారి చాయపటం ఊరేగింపు వివిధ గ్రామాల భక్తుల బృందం జరుపబడును. శ్రీవారి పాదుక మహా పూజ కార్యక్రమం నిర్వహించబడును అన్నదాన కార్యక్రమము సన్మాన కార్యక్రమం కూడా నిర్వహించడం జరుగుతుందని భక్తులు వివరించారు. ఇట్టి పూజా కార్యక్రమానికి మరికల్ మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన భక్తులు భారీ సంఖ్యల్లో హాజరుకావాలని భక్తులు కోరారు.

## సహస్ర ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



చౌటుప్పల్ మార్చ్ 8 (నగర నిజం) : చౌటుప్పల్ మండల పరిధిలోని పంతంగి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ పురస్కరించుకొని గ్రామంలోని మహిళలకు సహస్ర ఫౌండేషన్ చైర్మన్ తెలంగాణ హెూమియో డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు చినుకని శివప్రసాద్ శాలువలతో సత్కరించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుడాలని తెలిపారు. వాళ్లకి అనునిత్యం సహస్ర ఫౌండేషన్ అందుబాటులో ఉంటునందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సహస్ర ఫౌండేషన్ అధ్యక్షులు చినుకని యువరాజు, రిటైర్డ్ ఉపాధ్యాయులు బాతరాజు ఆగయ్య గ్రామ మహిళలు పాల్గొన్నారు.

## మహిళలు తమ విధుల్లో గొప్పగా రాణిస్తూ ఇతరులకు ఆదర్శంగా నిలవాలి

• పేట జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్



నారాయణపేట,మార్చి 8, (నగరనిజం):మహిళా పోలీసులు తమ విధి నిర్వహణలో గొప్పగా రాణిస్తూ ఇతర మహిళలకు ఆదర్శంగా నిలవాలని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు తెలిపారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి-8 ని పురస్కరించుకొని నారాయణపేట జిల్లాలో ఉన్న మహిళ పోలీసులు, డిపిఓ స్టాఫ్, ఆఫీస్ స్టాఫ్ తో జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ఐపీఎస్ గారు ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి మహిళ పోలీసులచే కేక్ కట్ చేయించి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... ప్రస్తుత రోజుల్లో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, మహిళలకు ఓర్పు, సహనం, పట్టుదల ఎక్కువ అని ప్రపంచానికి వెలుగు చూపేది మహిళ అని అన్నారు. పురుషులతో పోటీపడి ఉద్యోగ అవకాశాల్లో విధుల్లో వారితో సమానంగా మహిళలు పనిచేయడం గొప్ప విషయం అని తెలిపారు. శాంతి భద్రతల విషయంలో జిల్లా పోలీస్ శాఖలో పలు విభాగాల్లో మహిళా పోలీస్ అధికారులు సిబ్బంది సమర్థవంతంగా పనిచేస్తున్నారని తెలిపారు. ఎక్కడైనా ఇంట్లో మహిళ బాగా చదివితే ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందని తెలిపారు. ప్రస్తుతం మహిళలు ఇంట్లో పని చేస్తూ కూడా తమ విధి నిర్వహణలో రాణిస్తున్నారని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మహిళా పోలీసులకు విధి నిర్వహణలో ఉన్నప్పుడు గాని పోలీస్ స్టేషన్లో గాని పని చేసే చోట ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. ఎవరికైనా ఏమైనా సమస్యలు ఉంటే జిల్లా పరిధిలో మహిళా ఉద్యోగులకు ప్రత్యేకంగా ఇంటర్నల్ కంప్లైంట్ సెల్ ఉంది అని అందులో కంప్లైంట్ చేయవచ్చని మహిళా పోలీసులకు సూచించారు. ఈ కార్యక్రమంలో డీఎస్పీ ఎన్ లింగయ్య, ఆర్ ఐ నరసింహ, మహిళ ఎస్సైలు స్వాతి, సునిత, రేవతి, గాయత్రి, మహిళ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీ సభాపతి స్పీకర్కు ఘన సన్మానం




నారాయణపేట, మార్చి 8, ( నగర నిజం):అసెంబ్లీ సభాపతి స్పీకర్ గడ్డం ప్రసాద్ గారిని సన్మానించిన రాష్ట్ర అధ్యక్షులు కరణం తెలంగాణ రాష్ట్ర జాతీయ మాలల ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ గ్యాంగ్ హన్మంతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆవుల సుధీర్ రాష్ట్ర కార్యదర్శి మన్య రంగ కలిసి సన్మానించడం జరిగింది. పలు విషయాలపై చేర్పించడం జరిగింది.

## ఎట్టకేలకు మిషన్ భగీరథ మంచినీరు సరఫరా

• వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని మంచినీని వృథా చేయొద్దు

• దావుద్ గూడ పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్



మహేశ్వరం మార్చ్ 08, (నగరనిజం):నగరనిజం దినపత్రిక కదనంతో ఎట్టకేలకు దావుద్ గూడ గ్రామంలో మిషన్ భగీరథ అధికారులు మంచినీటి సరఫరాను పునరుద్ధరించారు. రంగారెడ్డి జిల్లా కందుకూరు మండల పరిధిలోని దావూద్ గూడ గ్రామంలో గత వారం పది రోజుల నుండి మిషన్ భగీరథ మంచినీరు రాకపోవడంతో తీవ్ర ఇబ్బంది పడుతున్న కథనంపై శనివారం నగర నిజం దినపత్రిక "దావూద్ గూడా లో మంచినీటి కొరత" అనే శీర్షిక ప్రచురించింది దీంతో ఆగమేఘాల మీద అధికారులు చెడిపోయిన గేటు వాల్ ను బాగు చేయడంతో శనివారం నుండి మంచినీరు సరఫరా అవుతుందని గ్రామస్తులు తెలిపారు. గేట్ వాల్ చెడిపోవడంతోనే మంచినీటి సరఫరా ఇబ్బంది ఏర్పడిందని పైపుకు సరిపడే గేట్ వాల్ అందుబాటులో లేకపోవడంతోనే కాస్త ఇబ్బంది ఏర్పడిందని పంచాయతీ సెక్రటరీ చంద్రశేఖర్ తెలిపారు. ఈ సందర్భంగా సెక్రటరీ చంద్రశేఖర్ మాట్లాడుతూ వేసవికాలాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలు మంచినీటిని వృథా చేయకుండా జాగ్రత్తగా వినియోగించుకోవాలని ఆయన దావుద్ గూడ గ్రామ ప్రజలకు విజ్ఞప్తి చేశారు.




## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

• మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో




నారాయణపేట,మార్చి 8, ( నగరనిజం):నారాయణపేట జిల్లాలోని మండల కేంద్రంలో మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో శనివారం నెహ్రు యువ కేంద్ర మహబూబ్నగర్ వారి సమక్షంలో అంతర్జాతీయ మహిళ దినోత్సవం కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమం లో జిల్లా యువజన అధికారి శ్రీ కోట నాయక్ సార్, యూత్ కోఆర్డినేటర్ అనిల్ గౌడ్,మరికల్ ఎస్సై రాములు, రాజేంద్ర, సుధాకర్, యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు మాజీ యువక మండలి అధ్యక్షులు సూర్య ప్రకాష్ ఆంజనేయులు, రవి కిరణ్, కొండయ్య గారు కమిటీ సభ్యులు అంజప్ప,మహేందర్ రెడ్డి వెంకటేష్, అశోక్, నవీన్, వినయ్, రాఘవేందర్, చెన్నయ్య, హర్షవర్ధన్ రెడ్డి, విగ్నేష్, శేఖర్ పాల్గొన్నారు.



# హెచ్ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు



మరికల్ యువక మండలి ఆధ్వర్యంలో నెహ్రూ యువ కేంద్ర మహబూబ్నగర్ వారి సమక్షంలో లైంగిక వ్యాధులపై( హెచ్ఐవి ఎయిడ్స్ ) యువతకు విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో జిల్లా యువజన అధికారి శ్రీ కోట నాయక్ సార్ యూత్ కోఆర్డినేటర్ అనిల్ గౌడ్, మరికల్ ఎస్సై రాములు, రాజేంద్ర, సుధాకర్, యువక మండలి అధ్యక్షులు శ్రీకాంత్ రెడ్డి గారు, ప్రధాన కార్యదర్శి వై శ్రీనివాసులు మాజీ యువక మండలి అధ్యక్షులు సూర్య ప్రకాష్ ఆంజనేయులు, రవి కిరణ్, కొండయ్య, కమిటీ సభ్యులు అంజప్ప,మహేందర్ రెడ్డి వెంకటేష్, అశోక్, నవీన్, వినయ్, రాఘవేందర్, చెన్నయ్య, హర్షవర్ధన్ రెడ్డి, విగ్నేష్, శేఖర్ పాల్గొన్నారు.

# కల్తీ నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు





ఖమ్మం : మార్చి 8, ( నగర నిజం ప్రతినిధి ):కల్తీ నర్సయ్య దొర చారిటబుల్ ట్రస్ట్ ఖమ్మం వారు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ సందర్భంగా ఉన్నత విలువలు కలిగిన మహిళలను అవార్డుల ద్వారా సత్కరించారు . ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ అక్షిత ప్రముఖ నాడీ వైద్య నిపుణులు మన రాష్ట్రంలో ఒకే ఒక్క ఏకైక డాక్టర్ . గడప రాధిక , డాక్టర్ ఎస్ వి ఆర్ వెంకటేష్ లు ముఖ్య అతిథులుగా విచ్చేసి అవార్డులను అందజేశారు . ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన డాక్టర్ చీమల కోటేశ్వరమ్మ మహిళలను ఉద్దేశించి రాబోయే తరానికి ఆదిశక్తుల్లా మారి మహిళా స్ఫూర్తిని పెంపొందించే విధంగా తయారు కావాలని తెలిపారు . 60 మందికి అవార్డులను అందజేశారు .

# వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఉమెన్స్‌డే సెలెబ్రేషన్స్





ఖమ్మం : మార్చి 8, ( నగరనిజంప్రతినిధి):ఖమ్మం : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా స్థానిక వేముల ఫంక్షన్ హాల్లో సాంస్కృతిక కార్యక్రమాలు వాసవి వనిత క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమంలో వాసవి వనిత క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు వేముల శశికళ చౌడవరపు సీతామహాలక్ష్మీ కోశాధికారి బుద్ధ శ్రీదేవి యర్రం సుజాత మోహనదాసు వాసవి వనిత క్లబ్ మాజీ అధ్యక్షురాలు ప్రతాపని శైలజ దేవరశెట్టి శైలజ వేముల అరుణ దాచేపల్లి సృజన వంకాయల స్వాతి యర్రం స్వరూప దేవరశెట్టి సుగుణ తదితరులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో మహిళలు వివిధ ఆట పాటలతో ఒకరికొకరు కేక్ తినిపించుకున్నారు . హొటల్ సత్యవైభవ్ మరియు హొటల్ సత్యకొనార్క్ యజమానులు ప్రతాపని శైలజ గిఫ్ట్ కూపన్లు అందించారు . మహిళలు ఇప్పుడు అన్ని రంగాలలో రాణిస్తున్నారు అని ఇంకా ప్రభుత్వాలు పురుషులతో సమానంగా హక్కులు కల్పించాలి అని కోరారు.

# విజయవంతమైన ఖమ్మం జిల్లా బీసీ సదస్సు



ఖమ్మం : మార్చి 8 నగర నిజం ప్రతినిధి):ఖమ్మంలోని శాంతి హొటల్ కాన్ఫరెన్స్ హాల్ నందు శనివారం తెలంగాణ బీసీ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఖమ్మం జిల్లా బీసీ సదస్సు విజయవంతమైంది . ఈ కార్యక్రమంలో భాగంగా ముందుగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మాతా సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించడం జరిగింది . చైర్మన్ పెరుగు వెంకటరమణ యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పించి చట్టబద్ధంగా క్యాబినెట్ ఆమోదం తెలపడంశుభ సూచకం.ఇక బీసీ ఉద్యమానికి వజ్రాయుధం దొరికినట్లేనని దీనితో మన పోరాటాన్ని ఉధృతం చేయాలని కోరారు ఈ కార్యక్రమంలో చేకూరి చైతన్య జి నరేందర్ పాల్వంచ రామారావు కత్తి నెహ్రూ గౌడ్ స్వర్ణ కుమార్ గరిడేపల్లి సత్యనారాయణ చల్ల హనుమంతు వల్లెపు సోమరాజు ప్రొఫెసర్ చేకూరి రమేష్ రిటైర్డ్ ఎంపీడీవో కొండ పద్మ మేకల సుగుణ రావు కోటేష్ యాదవ్ పద్మాచారి ముత్రిమేకల అమరయ్య ఏడుకొండలు బత్తుల గోపాల్ రావు వై నాగేశ్వరరావు కందిమల్ల చంద్రశేఖర్ బాజీని తిరుపతిరావు పెళ్లూరి విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు .

# బీజేపీ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం



చౌటుప్పల్ మార్చ్, 8,(నగరనిజం) : అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భారతీయ జనతా పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన ఆధ్వర్యంలో చౌటుప్పల్ గాంధీ పార్కులో ఏర్పాటు చేసిన సమావేశంలో మహిళలు, ప్రజా ప్రతినిధులుగా గెలుపొందిన వారిని వివిధ రంగాలలో రాణిస్తున్న మహిళలను సన్మానించారు. ఈ సమావేశం అనంతరం తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నేటికి మహిళలకు ఎలాంటి పథకాలు అమలు చేయలేదు పైగా ఈ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తరువాత మహిళలపై అత్యాచారాలు హత్యలు, మితిమీరినవి కాంగ్రెస్ 6 గ్యారంటీలు 420 హామీలతో మహిళలని మభ్యపెట్టి అధికారంలోకి వచ్చి ఏ ఒక్క హామీని కూడా నెరవేర్చలేక పోయింది. ఈ కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి మహిళలు తగిన బుద్ధి చెప్పాలని నాయకులను నిలదీయాలని ఈ మహిళా దినోత్సవ సందర్భంగా తెలియజేస్తూ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్లేకార్డులతో గాంధీ పార్క్ నుండి తంగడిపెల్లి రోడ్డు చౌరస్తా వరకు అటు నుండి బస్ స్టేషన్ రోడ్డు మీదుగా చాకలి ఐలమ్మ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి తగిన బుద్ధి రావాలని కోరనైనదిఈ మహిళా దినోత్సవ కార్యక్రమంలో ర్యాలీలో రమణ గోని దీపిక, తడక సురేఖ,నూనె మాధవి, పోలోజు గాయత్రి,రేవెల్లి స్వప్న,గోశిక నీరజ , ఊడుగు విజయలక్ష్మి , ముత్యాల పుష్ప,ఓనం జయశ్రీ,పిల్ల అంజమ్మ, ఊదరి శారద,వర్మ నాగరాణి, అమృతం కృష్ణవేణి,ఫర్ని గాయత్రి, బొడిగ పద్మ,బొడ్డు రేణుక, కూడుగు మహేశ్వరి, పల్చం ఇందిరా,నల్లంకి జ్యోతి,కాట్రోతు లక్ష్మీ,పి జ్యోతి, ఎన్ సరిత, గోషిక లావణ్య,పర్నే రాని, ఇటకాల విజయ,బంగారు సంతోష,బాదరాజు లక్ష్మి, కురుమిద్ద నవ్య,వీరమల్ల ధనలక్ష్మి,మాధగోని వజ్రమ్మ, తదితర మహిలు పాల్గొన్నారు.

# సామినేని నాగమణి ఖర్మ కార్యక్రమం కు హాజరైన ఎమ్మెల్సీ మాజీ ఖమ్మం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య




ఖమ్మం : మార్చి 8, ( నగర నిజం ప్రతినిధి ):ముదిగొండ మండలం మాజీ ఎంపిపి సతీమణి శ్రీమతి సామినేని నాగమణి ఇటీవల అనారోగ్యంతో మరణించినారు. వారి ఖర్మ కార్యక్రమం కు హాజరై వారి చిత్ర పటానికి నివాళులు అర్పించిన ఎమ్మెల్సీ ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మరియు మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య. ఈ సందర్భంగా మాజీ ఎంపిపి సామినేని హరిప్రసాద్ ను మరియు వారి కుటుంబాన్ని పరామర్శించారు. ఈ కార్యక్రమంలో ముదిగొండ మండల పార్టీ అధ్యక్షులు వాచేపల్లి లక్ష్మా రెడ్డి నాయకులు మొండితొక జయకర్ రంగిశెట్టి కోటేశ్వరరావు పోట్ల ప్రసాద్ బంక మల్లయ్య ముత్యాల వెంకటప్పారావు గడ్డం వెంకట్ పచ్చా సీతారామయ్య మీగడ శ్రీనివాస్ ఇటికల శ్రీనివాస్ నాగార్జున శంకర్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా కార్మికులను సన్మానించిన గాంధీ గ్లోబల్ అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య



చౌటుప్పల్ ,మార్చ్, 8 ,(నగరనిజం) : మహిళలు ఆర్థిక స్వాలంబన సాధించినప్పుడే దేశం పురోభివృద్ధి సాధిస్తుందని తెలంగాణ మున్సిపల్ చాంబర్స్ చైర్మన్ వెనె రెడ్డి రాజు అన్నారు. చౌటుప్పల్ గాంధీగ్లోబల్ ఫ్యామిలీ ఆధ్వర్యంలో శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. గాంధీగ్లోబల్ ఫ్యామిలి అధ్యక్షురాలు వెన్ రెడ్డి సంధ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం లో పురపాలక మహిళ కార్మికులను ఘనంగా సన్మానించారు. మహిళా దినోత్సవ విశిష్టతను తెలియ చేశారు. సృష్టికి మూలం స్త్రీ అని స్త్రీ ఎక్కడైతే గౌరవింపబడు తుందో ఆ సమాజం ఉన్నతికి జోహద పడుతుందని అన్నారు. ఈ సంధర్భంగా మునుగోడు శాసన సభ్యులు గా కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పిలుపు మేరకు మద్యం బెల్టు షాపులు నిర్మూ లిస్తామని మహిళలతో వెన్ రెడ్డి రాజు ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో ఉజ్జిని మంజుల, బొబ్బిళ్ళ సంధ్య,పోలోజు శ్రీలత, తూర్పునూరి భవాని, కాసాని ఐలమ్మ, పోలజు జయశ్రీ ,సుర్వి మంజుల, ఝాన్సిరాణి , సువర్ణలక్ష్మి, కానని పద్మ, పల్సమ్ నిర్మల,యామిని, సూరోజు శోభ, నేకంటి అనుషా,జాన్నల రమా, జూకంటి రేవతి తదితరులు పాల్గొన్నారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడులు



నారాయణపేట, మార్చి 8, ( నగరనిజం): పేట జిల్లాలోని మద్దూరు మండలంలోని కొత్తపల్లి గ్రామ శివారులోని శనివారం పేకాట సవరాలపై మద్దూర్ పోలీస్ స్టేషన్ పోలీసులు జిల్లా టాస్కోర్స్ పోలీసులు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ఏడుగురిని పట్టుకోవడం జరిగింది. రూ 45000 రూపాయలు నగదు, సెల్ ఫోన్లు వారిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మద్దూరు పోలీసులు తెలిపారు.

# ఆధునిక సాంకేతిక యుగంలో అన్ని రంగాల్లో దూసుకేళ్తున్న మహిళలు

- వెంకటాయపల్లిలో ఉత్సాహంగా మహిళా దినోత్సవ వేడుకలు
- ఆటపాటలు,సంస్కృతిక కార్యక్రమాలలో పాల్గొన్న మహిళలు





మార్చి 08,(నగరనిజం ప్రతినిధి)మహబూబ్ నగర్ జిల్లా దేవరకద్ర మండలం వెంకటాయపల్లి గ్రామంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఉదయం నుంచి సాయంత్రం వరకు ఆట,పోటీలు సాంస్కృతిక కార్యక్రమాలు ఉత్సాహంగా పాల్గొన్న మహిళలు, చిన్నారులు. ఆటపోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది. అనంతరం వారు మాట్లాడుతూ ఆధునిక సాంకేతిక యుగంలో అన్ని రంగాలలో మహిళలు దూసుకెళ్తున్నారని అన్నారు. దేశంలో ఇంకా మహిళలపై దాడులకు సాగుతున్నాయని, మహిళలపై దాడులు చేసిన నిందితులను కఠినంగా శిక్షించే చట్టాలు తీసుకురావలన్నారు. మహిళల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మరిన్ని సంక్షేమ పథకాలు తీసుకువచ్చి మహిళల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామంలోని మహిళలు,చిన్నారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# మహిళ బిల్లులో బి.సి. మహిళలకు జనాభా ప్రకారం సబ్-కోటా ఇవ్వాలి

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ సభలో ఆర్.కృష్ణయ్య





హైదరాబాద్ మార్చి 8 (నగర నిజం )ప్రధాన మంత్రి నరేంద్ర మోడి మహిళల పక్షపాతి అన్నీ రంగాలలో మహిళలకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆలోచిస్తున్నారు. బి.సి. మహిళలకు కూడా ప్రాతినిధ్యం కల్పించాలని కోరారు. పార్లమెంట్ లో పాసైన మహిళ బిల్లులో బి.సి. మహిళలకు సట్ కోటా కల్పించాలని అప్పుడే బి.సి. మహిళల కు రాజ్యాధికారం దక్కుతుందని రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య అన్నారు. బి.సి మహిళకు సబ్ కోటా కల్పించాలని కోరుతూ ఈ రోజు విద్యానగర్ బి.సి భవన్ నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ వేడుకలకు బి.సి మహిళ నాయకురాలు జాతీయ కన్వీనర్ రమాదేవి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లక్ష్మి, లతా, మంజు వాణి, విజయ లక్ష్మి, రేణుకా, జయంతి తదితరులు మహిళలు పాల్గొని ప్రసంగించారు.

# భవన్స్ న్యూ సైన్స్, కాలేజీలో ఘనంగా"వాణిజ్య దీపిక"



హైదరాబాద్ మార్చి, 8 ,(నగరనిజం న్యూస్ ) భారతీయ విద్యాభవన్ , భవన్స్ న్యూ సైన్స్, కాలేజీలో మార్చి 5 మరియు 7 తేదీలలో రెండు రోజుల పాటు "వాణిజ్య దీపిక" (కామర్స్ మీట్) ను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాలేజ్ చైర్మన్ డా. ఎస్. జైకిషన్ , డా. వై. అశోక్ (సలహాదారు), ప్రిన్సిపాల్ డా. పి. కృష్ణ రావు విద్యార్థులను ప్రోత్సహించి, క్రియేటివ్ ప్రాజెక్టులు ప్రదర్శించేందుకు ప్రోత్సహించారు. విద్యార్థులు రూపొందించిన "రోబో", "కృత్రిమ మేధస్సు వ్యాపారంలో వినియోగం", "కామర్స్ లో వంటి నమూనాలు, అలాగే వివిధ పోస్టర్లు చాలా ప్రశంసలు అందుకున్నాయి. ఈ ప్రత్యేక కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రొఫెసర్ ఇంద్రకంటి శేఖర్ (ప్రిన్సిపాల్, కామర్స్ బిజినెస్ మేనేజ్‌మెంట్, హాజరై, విద్యార్థులకు విలువైన మార్గదర్శనం అందించారు. గౌరవ అతిథిగా ప్రొఫెసర్ ఎ. ప్యాట్రిక్ (బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్, ) హాజరై, విద్యార్థుల క్రియేటివిటీకి ప్రోత్సాహం అందించారు. ఈ సందర్భంగా కాలేజ్ చైర్మన్ డా. ఎస్. జైకిషన్ మాట్లాడుతూ 1956లో న్యూస్ సైన్స్ కాలేజ్ సి సుదర్శన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. తెలంగాణలో విద్యా సౌకర్యాలు లేని సమయంలో వెనుకబడిన తరగతుల వారికి విద్య అందుబాటులో ఉంచడానికి ఈ కాలేజీ ఏర్పాటు ముఖ్య ఉద్దేశం అని అన్నారు. రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్ ఆశయాలు కనుగొనంగా ఆయన ఆదేశం మేరకు సుదర్శన్ హైదరాబాద్ వచ్చి ఈ కాలేజీ ను ప్రారంభించడం జరిగిందని తెలిపారు. ఈ కాలేజీ స్టార్ట్ అయినప్పటి నుండి ఇందులో ఇందులో చదువుకున్న వారు ఆణిముత్యాలుగా తయారై దేశానికి ఈ తోతిక సేవలను అందిస్తున్నారు ముఖ్యంగా ప్రధానమంత్రి హెల్త్ ట్రస్ట్ చైర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, బిజెపి జాతీయ నాయకులు లక్ష్మణ్,ఐ ఏ ఎస్ అధికారులు కెవి రమణ చారి, , రేవంత్ పీటర్,శాంతి స్వరూప్ , ఆక్స్ఫర్డ్ యూనివర్సిటీ,ఆర్ బి ఐ లో కూడా పలువురు ఉన్నత పదవులను చేపట్టి దేశానికి రాష్ట్రానికి సేవలు అందిస్తున్నారని తెలిపారు. అనంతరం ప్రిన్సిపాల్ డాక్టర్ పివి కృష్ణారావు మాట్లాడుతూ మేనేజ్మెంట్ సహకారంతో ఈ వ్యవస్థ ఇప్పటివరకు నిర్వహిస్తూ వస్తున్న నిర్వహిస్తూ వస్తున్నట్లు తెలిపారు. ఈ వాణిజ్య దీపిక కార్యక్రమం ద్వారా విద్యార్థులు తమ ప్రతిభను ప్రదర్శించడానికి మంచి అవకాశం పొందారు. భవిష్యత్తులో ఇలాంటి మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని ఆశిస్తున్నాము! ఈ కార్యక్రమాన్ని భవన్ న్యూ సైన్స్ కళాశాల (వాణిజ్య విభాగం), శ్రీమతి కె. అర్చన మరియు శ్రీమతి మాధవి సమన్వయం చేశారు. ప్రభుత్వం ఈ కళాశాలకు మరింత ప్రోత్సాహం అందిస్తే రానున్న కాలంలో దేశానికి మరింత మంది ఆణిముత్యాలను అందించే అవకాశం ఉందన్నారు. వాణిజ్య రంగంలో కొత్తూరువ మేధస్సును విద్యార్థులకు అందించే ఉద్దేశంతో కృష్ణారావు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమం విజయవంతమైంది.

# స్త్రీరస్తు...శుభమస్తు...
# ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

- సెయింట్ జూడ్స్ పాఠశాలలో నిర్వహణ
- ఉత్సాహంగా పాల్గొన్న నారీమణులు
- విద్యార్థుల తల్లిదండ్రుల సమక్షంలో కేక్ కట్ చేసిన ప్రిన్సిపాల్
- వనితలకు క్రీడా పోటీలు నిర్వహించిన పాఠశాల యాజమాన్యం
- ఆనందోత్సవంగా గడిపిన మహిళలు విద్యార్థులు
- ప్రిన్సిపల్ ఉషారాణికి జ్ఞాపకార్థంగా ఫోటో అందించిన ఉపాధ్యాయ బృందం
- మహిళలు ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- మహిళలు అత్యంత శక్తివంతులు
- పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉషారాణి









వికారాబాద్ జిల్లా ప్రతినిధి ,మార్చి ,8 నగరనిజం : స్త్రీరస్తు శుభమస్తు అంటూ సెయింట్ జూడ్స్ ప్రైమరీ పాఠశాలలో శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా శాంతి జ్యోతి, షీలా స్నేహలత రిటైర్డ్ టీచర్ సెయింట్ జూడ్స్ హై స్కూల్ వారు పాల్గొన్నారు. ముఖ్య అతిథుల విద్యార్థిని విద్యార్థుల మరియు తల్లిదండ్రుల సమక్షంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉషారాణి కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళా దినోత్సవ సందర్భంగా నారీమణులకు పాఠశాల ఆవరణంలో పోటీలు నిర్వహించారు. విద్యార్థిని విద్యార్థులు మహిళా దినోత్సవం సందర్భంగా పాఠశాల ఆవరణంలో ఆనందహేళలో గడిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ బాల్యంలో బాల బాలికలకు ఎదురైన ఇబ్బందులను ఒడిదుడుకులను ఆత్మస్థైర్యంతో ఎదుర్కొరాలని ఆమె పిలుపునిచ్చారు. మహిళలు జీవితంలో ఎదురయ్యే సమస్యలను దీటుగా ఎదుర్కొని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. మహిళలు చైతన్యవంతులై ఆత్మస్థైర్యంతో ముందుకు సాగి ఆశించిన లక్ష్యాలను సాధించాలని ఉషారాణి అన్నారు. మహిళలకు అన్ని విధాలుగా సమాజంలో పురుషులకు సమానంగా స్త్రీలు పోటీపడి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఉషారాణి సూచించారు. ఇప్పుడున్న సమాజంలో ప్రపంచంలో సగభాగానికి పైన మహిళలే ఉన్నారని ఎన్నో రంగాలలో ముందుండి స్ఫూర్తిగా నిలుస్తున్నారని ఆమె గుర్తు చేశారు. ప్రభుత్వం మహిళలకు రిజర్వేషన్ల ద్వారా ఎన్నో అవకాశాలను కల్పిస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యంతో ముందుకెళ్తే అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతామని ఉషారాణి తెలిపారు. మహిళలు రాజకీయంగా ఆర్థికంగా ముందుకెళ్లాలని గతంలో మహిళలు చదువుకు ఆదరణకు దూరంగా ఉండేవారు కాలం మారినకొద్దీ పురుషులతో సమానంగా పోటీపడి ప్రతి రంగంలో ముందు ఉండాలన్నారు. సృష్టికి మూలమైన మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలన్నారు. మహిళలు అన్ని రంగాలలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని మగవాళ్ళకి దీటుగా అన్ని రంగాలలో రాణించాలని కోరుతున్నాను అన్నారు. మహిళలు గ్రామస్థాయి నుండి దేశ స్థాయి వరకు మహిళలు మరిన్ని పదవులు ఆశించాలని కోరారు. ఎక్కడ స్త్రీలు పూజింపబడతారో.. అక్కడ దేవతలు కొలువై ఉంటారని ఎక్కడ స్త్రీలు గౌరవింపబడరో అక్కడ సత్కర్మలకు విలువ ఉండదని ఆమె గుర్తు చేశారు. అనంతరం పాఠశాలలో మహిళలకు నిర్వహించిన పోటీల్లో విజయం సాధించిన మహిళా మణులకు బహుమతులను ముఖ్య అతిథుల చేతుల మీదగా ప్రధానోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయ బృందం తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా పోలీసులకు సన్మానం



హైదరాబాద్ మార్చి 8 (నగరనిజం న్యూస్ )కాచిగూడ పోలీస్ స్టేషన్ నూతన సర్కిల్ ఇన్స్పెక్టర్ గా జ్యోత్స్న నియమితులయ్యారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శివసేన తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆంధ్రపు సుదర్శన్ ఆధ్వర్యం లో జ్యోత్స్న తో పాటు మహిళా కానిస్టేబుల్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమం లో గ్రేట్ హైదరాబాద్ శివసేన అధ్యక్షులు గౌట్ గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అన్ని రంగాలలో రాణించాలి

ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక



చౌటుప్పల్ మార్చి 8 (నగరనిజం న్యూస్ )అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పాలకూరల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ ఆధ్వర్యంలో మహిళలకు అభినందన ఆరోగ్యపైన సదస్సు నిర్వహించారు. అదేవిధంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి ప్రముఖ వైద్యురాలు డాక్టర్ శ్వేతా ప్రియాంక పాల్గొన్నారు. ఈ సందర్బంగా ఆమె మాట్లాడుతూ మహిళల ఆరోగ్యం పైన దేశ సుసంపన్నత ఆధారపడి ఉంది. కావున మహిళలు తమ ఆరోగ్యముయెడల శ్రద్ధ వహించాలని తెలిపారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చౌటుప్పల పారిశుద్ధ్య కార్మికులకు చీరలు అందజేసి అభినందన సన్మానము నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ మురళి గౌడ్ అధ్యక్షత వహించారు కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా పట్టభద్రుల సంఘం అధ్యక్షులు బడుగు శ్రీరాములు చౌటుప్పల మండల ప్రజా పరిషత్ పూర్వ ఉపాధ్యక్షులు బొంగు జంగయ్య గౌడ్ చట్టం జిల్లా అధ్యక్షులు దబ్బటి శేఖర్ పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

- జిల్లాలో 1631 కేసుల రాజి
- జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8 నగర నిజం : రాజీమార్గమే రాజ మార్గమని వికారాబాద్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి సున్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా నాలుగు నియోజక వర్గాలలో అనగా వికారాబాద్ పరిగి తాండూర్ కొడంగల్ కోర్టులలో నిర్వహించిన లోకాదాలత్ లొ మొత్తం రాజి పడ్డ కేసులు 1631 కేసులు రాజీ పడ్డాయని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూలోకాదాలత్ అంటే ప్రజల న్యాయపిటమని జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సున్నం శ్రీనివాస్ రెడ్డి అన్నారు.వికారాబాద్ జిల్లా కోర్ట్ లొ నిర్వహించిన రాజిపడ దగ్గ కేసులు రజిచేసుకుందుకు మంచి అవకాశం. ప్రతి మూడు నెలలకి ఒకసారి నిర్వహించే లోక్ అదాలత్ లొ రాజీ పడ్డదగ్గ కేసులు అనగా అన్నదమ్ముల మధ్య తాగదాలు చెక్ బౌన్స్ కేసులు మోటార్ వెకిల్ ప్రమాదము కేసులు కుటుంబ తాగాదా కేసులు భార్యభర్తల కేసులు ఇలాంటి వన్ని కేసులు ఏళ్ల తరబడి కోర్టుల చుట్టూ తిరుగకుండా రెండువర్గాలు కూర్చుని మాట్లాడుకొని కేసులను తొలిగించుకునే అవకాశం. జాతీయ న్యాయసేవ చట్టం 1987తీసుక రావడం జరిగింది.ఎందుకంటే న్యాయమూర్థుల సంఖ్య తక్కువగా ఉండడము కేసులసంఖ్య పెరిగి పోవడము జరుగుతుంది వేసిన కేసులకు సత్వర న్యాయము జరగ పోతుంది కాబట్టి ఈ లోకాదాలత్ ద్వారా రాజి దగ్గర కేసులు రాజిపడేలా అవకాశం కల్పించారు. కాబట్టి కోర్టు లకు పనిభారము తగ్గుతుంది అలాగే చిన్న కేసులకి ఏళ్ల తరబడి కోర్ట్ చుట్టూ తిరుగకుండా ఉంటుంది అనే ఉద్దేశముతో లోకాదాలత్ పెట్టడము జరిగిందన్నారు .ఈ కార్యక్రమం. జిల్లా అదన పు న్యాయమూర్తి చంద్రకిశోర్ జిల్లా న్యాయసేవ సెక్రటరీ న్యాయమూర్తి డి బి షేతల్.. సీనియర్ సివిల్ న్యాయమూర్తి వెంకటేశ్వర్లు. జూనియార్ సివిల్ జడ్జి న్యాయమూర్తి శ్రీకాంత్. జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి.బార్ ప్రెసిడెంట్ అశోక్ కుమార్ . పిపి లు అన్వేషింగ్ సమీన బేగం మరియు న్యాయవాదులు పాలుగోన్నారుద.

# మహిళలలకు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన

## ప్రగతిశీల మహిళా సంఘం (విముక్తి) నాయకురాలు ఎన్ ప్రమీల పిలుపు



హుజూర్నగర్ మార్చి 8 (నగరనిజంన్యూస్ ) అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రలోనే అత్యంత ప్రాముఖ్యత కలిగిన రోజని,మార్చి నెల 8 ఓ తారీకు అంటేనే మనకు గుర్తుకు వచ్చేది.. అంతర్జాతీయ మహిళా దినోత్సవమనీ హుజూర్నగర్ డివిజన్ ప్రగతిశీల మహిళా సంఘం (విముక్తి) నాయకురాలు ఎన్ ప్రమీల అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా కితవారిగూడెం గ్రామంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ఆర్థిక సామాజిక హక్కులు సమానత్వము సాధికారత స్వావలంబన కొరకు పిలుపును ఇవ్వడం జరిగింది అయితే మహిళలు ఎదుర్కొంటున్నటువంటి ఎన్నో సమస్యలు, హత్యలు మానభంగాలు అదృశ్యం ఇలా ఎన్నో రకాలుగా మహిళలు పురుషాధిక్య ఆధిపత్యంలో నలిగిపోతున్నారు. భారతదేశంలో మనీ పూర్, సతీష్ గడ్, ఒరిస్సా రాష్ట్రాలలో ప్రధానంగా మహిళలు పోరాటాలు చేస్తా ఉన్నారు. మధ్య భారత దేశంలో కేంద్రంలో ఉన్నటువంటి బిజెపి ప్రభుత్వం నరేంద్ర మోడీ అమిత్ షా ల ప్రభుత్వం ఆపరేషన్ కగారు పేరుతో గత సంవత్సర కాలంగా 200 మందికి పైగా సామాన్య ఆదివాసి మహిళలను చిన్న పిల్లలను పొట్టన పెట్టుకుంది మావోయిస్టుల పేరుతో ఎన్కౌంటర్లో హతమారుస్తుంది గిరిజనుల పాదాల కింద ఉన్న అడవి భూములు అపారమైనటువంటి సంపదలో కార్పొరేట్ శక్తుల దోపిడికి గురికాకుండా ప్రాణాలను ఫణముగా పెట్టి కాపాడుకుంటున్న ఆదివాసి గిరిజన మహిళలను ప్రజలను మావోయిస్టులుగా ముద్ర వేసి హతమారుస్తూ ఉన్నారు. ఈ అంతిమ యుద్ధాన్ని ఆపాలని ప్రగతిశీల మహిళా సంఘం విముక్తి విజ్ఞప్తి చేస్తా ఉంది. ఇంకొక వైపు దేశంలో మహిళల ఆచారాలు ఆటపాటలు చదువు ఉద్యోగాల విషయాలలో చులకన చేయబడుతున్నారు ఈ సామ్రాజ్యవాద విష సంస్కృతిలో భాగంగా మార్కెట్లో సరుకు లాగా చూసే ప్రపంచ సుందరిమణుల అందాల పోటీలు హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు వార్తలు వస్తున్నాయి. అదేవిధంగా స్త్రీలపై బానిసత్వాన్ని రుద్దే బ్రాహ్మణీయ, మనువాద, పితృస్వామ్యంపై సంఘటితముగా ఉద్యమించాలి అదేవిధంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న అప్రజా స్వామిక విధానాల మూలముగా పురుషులతోపాటు స్త్రీలు ఆర్థిక రాజకీయ సామాజిక రంగాలలో వెనుకబడి కనీస జీవన ..ప్రమాణాలకు దూరం అవుతున్న నేపథ్యంలో మౌనాన్ని వీడాలి. శ్రామిక మహిళలు వర్గ పోరాటాలలో భాగస్వామ్యం కావాలి అని ఈ సందర్భంగా ఎన్ ప్రమీల పిలుపునొచ్చారు.

# కుటుంబానికి బీమా ధీమా

- ఇన్సూరెన్స్ అనేది ప్రతి వ్యక్తికి అవసరం
- బీమా ప్రతి కుటుంబానికి భద్రత కల్పిస్తుంది
- పుట్టిన 30 రోజుల నుండి 60 సంవత్సరాల వరకు లోపు బీమా వర్తింపు
- భీమ ప్రతి కుటుంబానికి ఎంతో ధీమా
- వికారాబాద్ బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8 నగర నిజం :శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ కంపెనీ వికారాబాద్ బ్రాంచ్ జీవిత బీమా చెక్కును పిచ్చకుంట్ల దేవమ్మకు పంపిణీ చేశారు.గ్రామం సాలిండాపూర్ మండలం బొమ్రాస్పేట్ జిల్లా వికారాబాద్, సాలిండాపూర్ గ్రామానికి చెందిన పిచ్చకుంట్ల సంగయ్య అనే వ్యక్తి వొద్దా 22,000 ప్రీమియంను సేల్స్ ఆఫీసర్ గౌతం కుమార్, డెవలప్మెంట్ ఆఫీసర్ కంకంటి సుదర్శన్, బిజినెస్ డెవలప్మెంట్ మేనేజర్ వినయ్ కుమార్ రెడ్డి ఏ ఐ పి పాలసీని కట్టించడం జరిగింది.ఈ పాలసీ మూడు సంవత్సరాల క్రితం పాలసీ తీసుకోవడం జరిగింది. గత సంవత్సరం డిసెంబర్ మాసంలో గుండెపోటుతో మరణించాడు అందుకుగాను పెట్టకుంట్ల దేవమ్మకు (4,64,616/) నాలుగు లక్షల,అరవై నాలుగు వేయిల, అరువందల పదారహారు రూపాయల చెక్కు ను బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ తో పాటు శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ హైదరాబాద్ జోన్ డీజీఎం నరేందర్ వికారాబాద్ డివిజన్ శ్రీనివాస్ చేతుల మీదుగా చెక్కు అందజేయడం జరిగింది. సందర్భంగా మేనేజర్ సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ జీవిత బీమా పొందడం వలన వారి కుటుంబానికి ఆర్థికంగా చాలా భద్రత ఏర్పడుతుంది కనుక ప్రతి ఒక్కరూ జీవిత బీమా కుటుంబ పెద్ద కు కచ్చితంగా తీసుకోవాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరామ్ సిబ్బంది బ్రాంచ్ మేనేజర్ సత్యనారాయణ,బిడియం వినయ్ కుమార్ రెడ్డి,బిడియం రామచందర్,బీడీఇ మమత,డెవలప్మెంట్ ఆఫీసర్స్ కంకంటి సుదర్శన్ ,నర్సింలు,కుమార్,రాజు,అనంతరెడ్డి,పోచయ్య సురేష్,అనిత, సత్యమ్మ,సేల్స్ ఆఫీసర్స్ అనురాధ,అంజయ్య రాజు, రవి,వెంకటయ్య, సి పరమేశ్వర్, అరుణ్,కృష్ణారెడ్డి శ్రీనివాస్ పద్మ, గోపాల్, శారద,అరుణ్ బంద్ అయ్యా,శేఖర్ పవిత్ర మధు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలను ఘనంగా సన్మానించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్









షాద్ నగర్ ప్రతినిధి మార్చ్ 8 నగర నిజం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో నియోజకవర్గంలోని అన్ని ప్రభుత్వ శాఖలకు సంబంధించిన పలువురు మహిళలను మహిళా స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ మహిళలకు ఘనంగా సన్మానించి సత్కరించారు. సమావేశంలో మహిళల అభిప్రాయాలను వారి మనోభావాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శంకర్ మహిళలను ఉద్దేశించి ప్రసంగించారు. పస్తులు ఉండైనా సరే తన కన్న బిడ్డలకు పట్టెడన్నం పెట్టె త్యాగమూర్తి అమ్మా అని కొనియాడారు. ఏ స్వార్థం లేని మహిళలు తమ కుటుంబం సమాజం కోసం రాత్రింబవళ్లు రెక్కలు ముక్కలు చేసుకుని కష్టపడుతుంటారని అన్నారు. నేడు మహిళలు అన్ని రంగాల్లో పురుషులకు దీటుగా ఎదుగుతున్నారని ముఖ్యంగా రాజకీయ రంగంలో కూడా రాణిస్తున్నారని అన్నారు. సమాజంలో మహిళలది గొప్ప పాత్ర అని అన్నారు. నేటి సమాజంలో దాడులు దౌర్జన్యాలు దుర్మార్గాలు మహిళల పట్ల ఆకృత్యాలు ఎక్కువయ్యాయని వీటిని సమూలంగా చట్టాల ద్వారా పెకిలిస్తామని అన్నారు. మహిళలు పనిచేసే ప్రాంతాల్లో మిగిలిచేష్టలు వెటకారాలకు గురవుతుండడం బాధాకరమని సమస్యలు ఉన్నచోట కొంగు నడుముకు చుట్టి ధైర్యాన్ని కూడగట్టుకుని ఎదిరించాలని వీరనారీగా తన సత్తా చాటాలని ఈ సందర్భంగా మహిళలకు సూచించారు. తను ఎమ్మెల్యేగా ఉన్న ఈ ప్రాంతంలో మహిళ ఉద్యోగులకు తను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా నందిగామ మాజీ ఎంపీపీ ప్రియాంక శివశంకర్ గౌడ్ మాట్లాడుతూ తల్లిదండ్రులు ఎంతో బాధ్యతగా ఆడపిల్లలను చదివించి వారిని ప్రయోజకులుగా చేస్తారని వారికి కుటుంబ సభ్యులు అందరూ ఎంతో అండగా నిలబడతారని అన్నారు. నేటి సమాజంలో కుటుంబ ఆర్థిక పరిస్థితులు ఇతర స్థితిగతులను అన్వయించుకుని కుటుంబాన్ని చక్కదిద్దుకునే ప్రధాన బాధ్యత మహిళలపై ఉందన్నారు. మహిళా శక్తి ఈ ప్రపంచానికి చాటుతూ నిత్యం ఎన్నో కష్టనష్టాలను అనుభవిస్తూ అభివృద్ధి ప్రదాతగా మహిళ నిలిచిపోయిందని అన్నారు. ఈ కార్యక్రమంలో కేశంపేట్ మాజీ జెడ్పిటిసి తాండ్ర విశాల శ్రావణ్ రెడ్డి, శాఖలకు సంబంధించిన మహిళ అధికారినిలు ఎస్సై సుశీల, ఇతర శాఖలకు చెందిన విజయలక్ష్మి, జ్యోతి, డాక్టర్ స్రవంతి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మహమ్మద్ అలీ ఖాన్ బాబర్, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నాగమణి, అనసూయ, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ యాదయ్య యాదవ్, గిరిజన కోఆర్డినేటర్ రఘునాయక్ పాల్గొన్నారు.

## వెంకమ్మగూడ గ్రామంలో సిసి రోడ్డు పనులను ప్రారంభించిన మాజీ వార్డ్ సభ్యుడు గుండాల సాములయ్య,



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 8 నగర నిజం నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ గుండాల సాములయ్య, కాంగ్రెస్ పార్టీ నాయకుడు చిర్రా నరసింహులు ఆధ్వర్యంలో షాద్నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ సహకారంతో పలు కాలనీలో సిసి రోడ్ పనులు చేరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో బుయ్యని సతీష్ గౌడ్, గొర్లపల్లి రాజు కుమ్మరి సాములయ్య మొగిలిగిద్ద దేవేందర్ గౌడ్ ,వడ్డే కృష్ణ మొగలిగిద్ద మాధవులు గౌడ్, తీగపురం రాజు తదితరులు పాల్గొన్నారు.

## పేట జిల్లా విశ్వహిందూ పరిషత్, బజరంగ్దళ్ కమిటీల ఎన్నిక



నారాయణపేట,మార్చి 8, ( నగర నిజం ):విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ నారాయణపేట్ జిల్లా కమిటీ లు శనివారం వేయడం జరిగిందని విలేకరులకు తెలిపారు.నారాయణపేట్ జిల్లా భజరంగ్ దళ్ కార్యవర్గ సభ్యులుగా మరికల్ మండలం నుండి యం. అనిల్ కుమార్ రెడ్డి,కుమ్మరి రాజు లను విహెచ్పి పెద్దలు ఎన్నుకోవడం జరిగింది.

## కన్హా శాంతి వనం లో నారి శక్తిని ముందుకు నడిపిస్తాం...

## కేంద్ర మంత్రి మన్సుక్ మాండవియ, బ్యాట్మెంటన్ కోచ్ పుల్లెల గోపీచంద్,








షాద్నగర్ ప్రతినిధి మార్చి 8 నగర నిజం నందిగామ మండలం లోనే చేగురు ఉమ్మడి గ్రామపంచాయతీ పరిధిలోని కన్హా శాంతి వనంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఫిట్ ఇండియా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సైకిల్ మారతన్ ను కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ, అస్సాం, మీజోరం క్రీడా మంత్రులు, బ్యాట్మెంటన్ కోచ్ పుల్లెల గోపీచంద్, పలువురు అథ్లెట్లు ప్రారంభించారు. కేంద్రమంత్రి మన్సుక్ మాండవీయ మాట్లాడుతూ.... నారిశక్తి ని ముందుండి నడిపిస్తామని, మహిళల ఎదుగుదల దేశ ప్రగతికి నాంది అన్నారు. ఫిట్ ఇండియా లో భాగంగా ప్రతి ఒక్కరు రోజు వ్యాయామం చేయాలని, ప్రతి ఆదివారం 2 గంటల పాటు సైకిల్ తొక్కడం చేయాలన్నారు. దేశం లో డయాబేటిక్ ను తరిమెసెందుకు ప్రదాని మోడీ ఫిట్ ఇండియా కు నాంది పలికారని అన్నారు.

బ్యాట్మెంటన్ కోచ్ పిల్లల గోపీచంద్ మాట్లాడుతూ... అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఇక్కడ జరుగుతున్న సైకిల్ మారతన్ కు 15 రాష్ట్రాల నుండి అతిధులతో పాటు, అథ్లెటిక్స్ రావడం సంతోషకరమన్నారు. మహిళా అథ్లెట్లు క్రీడల్లో ఉత్తమ ప్రతిభ కనబరుస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో మహిళలు యువకులు అభ్యాసులు భారీ ఎత్తున పాల్గొన్నారు.

## హయత్‌నగర్ నారాయణ స్కూల్‌లో ఘనంగా సైన్స్ ఫేర్

• విద్యార్థుల ప్రతిభను గుర్తించేందుకే సైన్స్ ఫేర్





హయత్‌నగర్, మార్చి 8(నగర నిజం ) : విద్యార్థుల ప్రతిభను వెలికితీయడంలో సైన్స్ ఫేర్ కీలక పాత్ర పోషిస్తుందని, ఇలాంటి కార్యక్రమాలు వారి సృజనాత్మకతను బయటకు తెచ్చే అవకాశం కల్పిస్తాయని నారాయణ స్కూల్ జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎం రవీంద్రబాబు అన్నారు.శనివారం నాడు హయత్‌నగర్ నారాయణ స్కూల్‌లో నిర్వహించిన సైన్స్ ఫేర్ లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ సైన్స్ ప్రాజెక్టులను ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కార్పొరేటర్ కళ్లెం నవజీవన్ రెడ్డి, జీఎం గోపాల్ రెడ్డి, ఏజీఎంలు రవీంద్రబాబు, మనోహర్ రెడ్డి, హెచ్‌ఆర్ మౌళి, ఆర్ అండ్ డి హెడ్స్ శివరంజని, మహేశ్వరి, మీనా, కోఆర్డినేటర్లు సృజన్ రాథోడ్, వాణి, ప్రియాంక హాజరై, విద్యార్థులు ప్రదర్శించిన వైజ్ఞానిక నమూనాలను పరిశీలించి అభినందించారు.ఈ సందర్భంగా మాట్లాడిన అతిథులు, "విద్యార్థులు తమ చదువును ఆచరణాత్మకంగా అవగాహన చేసుకోవడంలో ఇలాంటి సైన్స్ ఫెయిర్ ఎంతో ఉపయోగపడతాయి" అని తెలిపారు. ఉపాధ్యాయులు బోధించిన పాఠ్యాంశాలపై విద్యార్థులు నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ముఖ్యమని, ప్రతి విద్యార్థి ప్రత్యేక శ్రద్ధ వహించి అధ్యయనం చేయాలని సూచించారు. విద్యార్థుల ప్రతిభను గుర్తించడం గురువుల బాధ్యత అని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో విద్యార్థుల తల్లిదండ్రులు, కాలనీలోని ప్రముఖులు కూడా పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన నమూనాలను పరిశీలించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపల్ లావణ్య రెడ్డి, ఏ.ఓ చంద్ర శేఖర్ గౌడ్, ఏ.డి నజీర్, వైస్ ప్రిన్సిపల్స్ మానస, లావణ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మరికల్లో అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

• మండల ఎంపీడీవో కొండన్న










నారాయణ పేట మార్చి 8,(నగరనిజం): అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా మరికల్ మండలంలోని కనుమనూర్ గ్రామపంచాయతీలో గ్రామసభ నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో ఎంపీడీవో గారు మాట్లాడుతూ, ఈ సృష్టికి మూలం మహిళలే అని, ఒక తల్లిగా చెల్లిగా భార్యగా కుటుంబాలలో, సమాజంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది మహిళ. మహిళలు తలుచుకుంటే ఏదైనా సాధించగాలరని, ఈరోజు మహిళలు అన్ని రంగాలలో ముందుంటున్నారని, మహిళలు విద్యాపరంగా అభివృద్ధి చెందినప్పుడే కుటుంబాలు గానీ, గ్రామం కానీ, జిల్లా కాని, రాష్ట్రం గాని, దేశం గానీ అభివృద్ధి చెందుతాయని అన్నారు. కనుక, మహిళలు అన్ని రంగాలలో అభివృద్ధి సాధించాలని అన్నారు. అదేవిధంగా మహిళలు విద్యాపరంగా, ఆర్థికంగా, వ్యాపార రంగాలలో అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆడపిల్లలకు చిన్న వయసులో పెళ్లిళ్లు చేయరాదని, బాల్య వివాహాల నిలుపుదలకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. కార్యక్రమంలో గ్రామ మహిళ సంఘాల అధ్యక్షులు, అంగన్వాడి టీచర్లు, మహిళా సంఘం సభ్యులు, వివోఏలు, ఆశ వర్కర్లు, గ్రామ మహిళలు, గ్రామ ప్రజలు, పంచాయతీ కార్యదర్శి, ఎంపీడీవో పాల్గొనడం జరిగింది..... అదేవిధంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పార్టీ రాష్ట్ర నాయకులు బంగ్లా లక్ష్మి కాంత్ రెడ్డి సమక్షంలో మహిళా అంతర్జాతీయ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మరికల్ మండల కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆర్యవైశ్య మహిళా సంఘం ఆధ్వర్యంలో మహిళ అంతర్జాతీయ దినోత్సవాన్ని మండల అధ్యక్షురాలు పాలుట్ల స్వప్న, పట్టణ మహిళా అధ్యక్షురాలు ఉమారాణి, సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కార్యాలయం వద్ద మహిళ అంతర్జాతీయ దినోత్సవం ఘనంగా నిర్వహించారు.

## మొగిలిగిద్ద అశోక్ జన్మదిన సందర్భంగా జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన గుండాల వేణుగోపాల్



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 8 నగర నిజం: నందిగామ మండల పరిధిలోని వెంకమ్మగూడ గ్రామ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు మరియు మాజీ వార్డు నెంబర్ గుండాల వేణుగోపాల్ ఆధ్వర్యంలో మొగిలిగిద్ద అశోక్ గౌడ్ పుట్టినరోజు సందర్భంగా పూల మాలలతో శాలువలతో ఘనంగా సన్మానించి వారికి శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు గుండాల వేణుగోపాల్ తెలిపారు. ఈ కార్యక్రమంలో గుండాల మల్లేష్. గుండాల శేఖర్. గొల్లపల్లి రాము. గుండాల కుమార్. ఎర్రోళ్ల సిద్దు. గుండాల మహేందర్. గుండాల శ్రీను. గుండాల శ్రీకాంత్. గుండాల మోహన్. మరియు గుండాల అనిల్ ( యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు షాద్నగర్) గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 8 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు)వనపర్తి పట్టణంలో నరసింగయపల్లి 4వ వార్డుకు చెందిన గగనం చంద్రశేఖర్ శనివారం నాడు మరణించడం జరిగింది స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓబీసీ పట్టణ అధ్యక్షులు బొంబాయి మన్నెంకొండ వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి కి సమాచారం ఇవ్వడంతో ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది బి పరుశురాం వడ్డే రాజు విజయ్ శ్రీను మహేష్ సహదేవ్ అందరు కలిసి మరణించిన గగనం చంద్రశేఖర్ మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవ వేడుకలు

• ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి



నారాయణపేట,మార్చి 8,( నగర నిజం ): నారాయణపేట జిల్లాలోని ధన్వాడ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం వద్ద శనివారం ధన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కావలి నరహరి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళ డాక్టర్లు, స్టాఫ్ నర్స్ లను ఆశా కార్యకర్తలను శాలువల తో ఘన సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు నాయకులు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పెద్దేముల్ లో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 8::::వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను కాంగ్రెస్ మహిళా నాయకురాలు సుమిత్ర రాథోడ్, జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శోభారాణి, వైస్ ఎంపీపీ మధులత ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. తాము ఎందులో తక్కువ లేమని, అన్ని రంగాలలో ముందుంటూ, మహిళలు తమ సత్తా చాటుతున్నారని కొనియాడారు. మహిళలు కేవలం ఇంటికే పరిమితం కాకుండా అన్ని ప్రభుత్వ, ప్రైవేటు రంగాలలో పనిచేస్తూ దీటుగా ముందుకు సాగుతున్నారని ప్రశంసించారు.ఈ వేడుకలలో మార్కెట్ కమిటీ మాజీ ఉపాధ్యక్షులు బుజ్జమ్మ, ఆశా వర్కర్లు, అంగన్ వాడి టీచర్లు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

• పాల్గొన్న బుయ్యని సరళా రెడ్డి



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 8::::తాండూర్ ఆర్టీసీ మహిళా ఉద్యోగినిల మధ్య కోలాహలంగా సంబరాలు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సరళా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతు ఆర్టీసీ మహిళా ఉద్యోగినులు ఏర్పాటు చేసిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొనడం గర్వకారణంగా ఉంది. మహిళల ప్రగతికి సంబంధించిన విషయాలపై మార్గదర్శనం అందించారు.ఈ కార్యక్రమం మహిళల కోసం ఓ ప్రేరణగా నిలుస్తుందని, సమాజంలో మార్పు తీసుకురావడానికి అందరం కలిసి ముందడుగు వేయాలనే సంకల్పాన్ని ఉట్టిపడేలా చేసింది.ఇట్టి కార్యక్రమంలో సరళా శ్రీనివాస్ రెడ్డితో పాటూ పలువురు రాజకీయ మహిళా ప్రముఖులు, ఆర్టీసీ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రమశిక్షణకు మారుపేరు పోలీసు డిపార్ట్మెంట్

• ప్రతి పోలీస్ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

• ఏఆర్ పోలీస్ సిబ్బందితో దర్బార్ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ





వికారాబాద్ జిల్లా ప్రతిని మార్చి 8 నగర నిజం : క్రమశిక్షణకు మారుపేరు పోలీస్ డిపార్ట్మెంట్ అని జిల్లా ఎస్పీ కే నారాయణరెడ్డి అన్నారు. శనివారం నాడు జిల్లా ఎస్పీ కె. నారాయణ రెడ్డి, జిల్లా ఏఆర్ పోలీస్ సిబ్బందితో దర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ సిబ్బంది తమ విధుల్లో, ముఖ్యంగా ఎస్కార్ట్ డ్యూటీ, గార్డ్ డ్యూటీ, జనరల్ డ్యూటీ, డ్రైవింగ్ డ్యూటీ, ఆఫీస్ వర్క్ తదితర సమయంలో ఎదుర్కొంటున్న ఇబ్బందులు, సమస్యలను జిల్లా ఎస్పీకి వివరించారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా ఎస్పీ సిబ్బంది సమస్యలను ప్రశాంతంగా ఆలకించి, వాటిపై సానుకూలంగా స్పందించారు. ఆయన మాట్లాడుతూ, పోలీస్ సిబ్బంది వ్యక్తీకరించిన సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి, తగిన అధికారులతో చర్చించి పరిష్కారం చూపుతామని హామీ ఇచ్చారు. అలాగే, "పోలీస్ డిపార్ట్మెంట్ అనేది క్రమశిక్షణకు మారుపేరు. ప్రతి ఒక్కరూ క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి. ముఖ్యమైన విధుల్లో సమయపాలన పాటించడంతో పాటు, నీట్ టర్న్ఔట్ అనుసరించాలి. జిల్లా పోలీస్ డిపార్ట్మెంట్ మంచి గుర్తింపు పొందాలంటే, ప్రతి పోలీస్ అధికారి ఉత్తమంగా పనిచేయాలి. అందరూ బాధ్యతతో పనిచేసి, పోలీస్ డిపార్ట్మెంట్‌కు మంచి పేరు తీసుకురావాలి" అని, ఇక ముందు ఏదైనా సమస్య ఉంటే నేరుగా తనని సంప్రదించాలని, పోలీస్ సిబ్బంది సమస్యల కొరకు ప్రత్యేకంగా జిల్లా పోలీస్ కార్యలయం లో "ఫిర్యాదుల పెట్టె"ను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని తెలియజేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సంధార్భంగా పోలీస్ డిపార్ట్మెంట్ లో పని చేస్తున్నా మహిళలకు మరియు జిల్లాలోని మహిళలందరికి జిల్లా ఎస్పీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో ఏఆర్ ఆర్ఎస్ఐలు, ఏఆర్ఎస్ఐలు, ఏఆర్ హెచ్‌సీలు, ఏఆర్ పీసీలు, ఏఆర్ డబ్ల్యూ పిసి లు తదితరులు పాల్గొన్నారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

నగరనిజం



# గద్వాల పట్టణంలోని ఘనంగా అంతర్జాతీయ మహిళ దినోత్సవ వేడుకలు

- మున్సిపల్ మహిళా పారిశుధ్య కార్మికులను ఘనంగా సన్మానించిన
- జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ
- మున్సిపల్ మాజీ చైర్ పర్సన్ బి.ఎస్.కేశవ్
- యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్







గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 9 ప్రతినిధి(ఎర్రమను బాలరాజు) : అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని శనివారం రోజున జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని రాజీవ్ గాంధీ సర్కిల్ నందు యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు ఆర్.తిరుమలేష్ యూత్ కాంగ్రెస్ సభ్యులతో కలిసి ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.ముఖ్య అతిథులుగా జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ, మున్సిపల్ మాజీ చైర్మన్ బి.ఎస్.కేశవ్,జిల్లా గ్రంథాలయ చైర్మన్ నీలి శ్రీనివాసులు,జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నాగ శిరోమణి,టిపిసిసి రాష్ట్ర నాయకులు గంజిపేట్ శంకర్, ఓబిసి సెల్ జిల్లా అధ్యక్షుడు నల్లారెడ్డి, పట్టణ అధ్యక్షుడు మహ్మద్ ఇసాక్ హాజరై పట్టణ మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులు, మహిళా కాంగ్రెస్ నాయకులతో కలిసి శ్రీమతి ఇందిరాగాంధీ విగ్రహాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన సన్మాన వేదికపై అతిథులు జ్యోతి ప్రజ్వలన చేసి,కేక్‌లు కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు..నిత్యం ప్రజలకు సేవలు అందిస్తున్న మున్సిపల్ పారిశుధ్య మహిళా కార్మికులను ఘనంగా సత్కరించి చీరాల పంపిణీ చేసి వారి సేవలను సరితమ్మ కొనియాడారు.ఈ సందర్భంగా సరితమ్మ మాట్లాడుతూ.పురుషులతో సమానంగా మహిళలు అన్ని రంగాల్లోరాణిస్తారని,ఆత్మగౌరవంతో హక్కుల కోసం పోరాడుతూ ముందుకు సాగాలని, మహిళలు అన్ని రంగాల్లో పురుష లతో సమానంగా రాణిస్తున్నప్పటికీ ఇంకా వివక్షకు గురి అవుతూనే ఉన్నారని సరితమ్మ తెలిపారు. మహిళలు మరింత శక్తి వంచన లేకుండా కృషి చేసి దానిని రూపుమాపాల్సిన అవసరం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మహిళా మాజీ కౌన్సిలర్లు కబీర్ దాస్ అనిత నర్సింహులు, శరద సురేష్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర జనరల్ సెక్రటరీ సుకన్య భీమ్,జిల్లా జనరల్ సెక్రటరీ యేసు,సీనియర్ కాంగ్రెస్ జిల్లా నాయకులు గోనుపాడు శ్రీనివాస్ గౌడ్, అల్వాల రాజశేఖర్ రెడ్డి, డి.అర్.శ్రీధర్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి,కోటేష్, పటేల్ శ్రీనివాసులు,మాల మహానాడు శ్రీనివాసులు,టిఎన్ఆర్ జగదీష్, పెదొడ్డి రామకృష్ణ,సద్దనోముపల్లి గోపాల్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు నర్సింహులు, సంకటి రాజేష్ కుమార్, జగదీష్, రవి,కొండపల్లి రాఘవేంద్ర రెడ్డి,ఓబులోనిపల్లి పరుష, ఆంజనేయులు, రంజిత్,మధు తదితరులు ఉన్నారు.

# రాష్ట్రంలో శకుని పాత్ర పోషిస్తున్న కేంద్ర మంత్రులు

## కిషన్ రెడ్డి, బండి సంజయ్ -ధ్వజమెత్తిన తెలంగాణ మంత్రులు-





- రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులపై రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు వినతి పత్రం సమర్పించిన మంత్రుల బృందం
- శంషాబాద్ విమానాశ్రయంలో అశ్విని వైష్ణవ్ ను కలిసిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, సీతక్క ఎంపీల బృందం

రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి) :బాధ్యత గల కేంద్ర మంత్రులుగా ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాష్ట్ర అభివృద్ధికి శకుని పాత్ర పోషిస్తున్నారని తెలంగాణ మంత్రులు మరోసారి ధ్వజమెత్తారు. రాజకీయ స్వార్థంతో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులను అడ్డుకుంటూ అభివృద్ధి నిరోధకులుగా మారుతున్నారని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ, సీతక్క ధ్వజమెత్తారు. మరోవైపు దశాబ్దాలుగా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన పెండింగ్ ప్రాజెక్టులను తక్షణమే మంజూరు చేయాలని మంత్రులు, ఎంపీల బృందం కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు విజ్ఞప్తి చేశారు. శనివారం నాడు రాష్ట్ర పర్యటన నిమిత్తం హైదరాబాద్ కు విచ్చేసిన కేంద్ర రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ ను శంషాబాద్ విమానాశ్రయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు రాష్ట్ర మంత్రుల బృందం. ఈ మేరకు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఆధ్వర్యంలో మంత్రులు కొండా సురేఖ, సీతక్క తో పాటు ఎంపీలు చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య తదితర నేతల బృందం శంషాబాద్ విమానాశ్రయంలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ తో భేటీ అయ్యారు. ఈ మేరకు అశ్విని వైష్ణవ్ ను ఘనంగా సన్మానించిన మంత్రుల బృందం... రాష్ట్రానికి రావలసిన రైల్వే ప్రాజెక్టుల కోసం వినతి పత్రం సమర్పించారు. దశాబ్దాలుగా పెండింగ్ ఉన్న రైల్వే డివిజన్, కాజీపేట కోచ్ ఫ్యాక్టరీ, రీజినల్ రింగ్ రోడ్డు రైల్వే లైన్ తదితర ప్రాజెక్టుల మంజూరు కోసం మంత్రుల బృందం కేంద్ర మంత్రికి వినతి పత్రం సమర్పించారు. అనంతరం శంషాబాద్ విమానాశ్రయంలో మీడియాతో మాట్లాడిన మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ.... రాష్ట్రానికి చెందిన కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ వైఖరి తూర్పారబట్టారు. రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి కృషి చేస్తుంటే కేంద్ర మంత్రులు బాధ్యత మరిచి అడుగడుగునా రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. బాధ్యత గల కేంద్ర మంత్రుల హోదాలో ఉన్న కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజకీయాలను పక్కనపెట్టి రాష్ట్ర అభివృద్ధి కోసం సహకరించాలని విజ్ఞప్తి చేశారు. దశాబ్దాలుగా రాష్ట్రానికి రావాల్సిన పలు రైల్వే ప్రాజెక్టులు పెండింగ్ ఉన్నాయని, ఈ విషయంలో బాధ్యత గల మంత్రులుగా కిషన్ రెడ్డి, బండి సంజయ్ ప్రాజెక్టుల సాధన కోసం కృషి చేయాలని వారు సూచించారు. ఇందుకోసం అవసరమైతే అఖిలపక్షం ఆధ్వర్యంలో ఢిల్లీకి వెళ్లడానికి తమ సిద్ధంగా ఉన్నామని, ఈ విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ చొరవ తీసుకోవాలని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖ కోరారు. రాష్ట్ర అభివృద్ధి ధ్యేయంగా పెట్టుకొని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక మెట్టు దిగి రాష్ట్ర ప్రయోజనాల కోసం కృషి చేస్తున్నారని, అయితే బాధ్యత గల కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ రాజకీయ స్వార్థంతో రాష్ట్రానికి రావాల్సిన ప్రాజెక్టులను అడ్డుకోవడం సిగ్గుచేటు అన్నారు. ఇప్పటికైనా కేంద్ర మంత్రులు తమ వైఖరిని మార్చుకొని రాష్ట్ర అభివృద్ధి కోసం కృషి చేయాలని మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కొండా సురేఖతో పాటు ఎంపీ కడియం కావ్య విజ్ఞప్తి చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఆదేశాలతోనే తాము కేంద్ర రైల్వే శాఖ మంత్రిని కలిసి నట్లు మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. రాష్ట్ర అభివృద్ధి విషయంలో కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ సహకరించక పోయినా రాబోయే నాలుగేళ్లలో తెలంగాణను ప్రపంచంలోనే నెంబర్ వన్ రాష్ట్రంగా నిలబెట్టడానికి తమ ప్రభుత్వం కృషి చేస్తుందని కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు.




# గాజీపూర్‌లో..ఉచిత మెగా కంటి వైద్య శిబిరం



నగర నిజం తాండూర్ ప్రతినిధి మార్చ్ 8:వికారాబాద్ జిల్లా తాండూర్ నియోజకవర్గం పెద్దేముల్ మండలం గాజిపూర్ గ్రామంలో శంకర కంటి ఆసుపత్రి సౌజన్యంతో.. ఎల్ఎన్ఆర్ యువసేన ఆధ్వర్యంలో ఉచిత మెగా కంటి వైద్య శిభిరాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఏ బ్లాక్ అధ్యక్షులు, ఎల్ ఎన్ ఆర్ యువసేన లొంక నర్సిములు మాట్లాడుతూ.. గత రెండేళ్ల నుంచి14 మెడికల్ క్యాంపులు నిర్వహించడం జరిగిందని కంటిచపతో బాధపడుతున్న వారిని ఆపరేషన్ చేయించి,మళ్లీ వారి గ్రామాలకు తీసుకుని రావడం జరిగిందని వివరించారు. ఎవరైనా కంటిచూపుతో బాధపడే వారు ఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులను సంప్రదించాలని కోరారు. అదేవిధంగా ఎల్ ఎన్ ఆర్ యువసేన ఆధ్వర్యంలో.. నిరుపేదలు అనారోగ్యానికిగురైతే కూడాఎల్ఎన్ఆర్ యువసేన సభ్యులను సంప్రదించవచ్చనితెలిపారు. మరోవైపు యువత కు స్వయం శిక్షణ ఇచ్చి వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని వివరించారు.ఈ సందర్భంగా శంకర కంటి ఆసుపత్రి వైద్య బృందం, ప్రజలకు ప్రతీ ఒక్కరికి ఆయన ధన్యవాదాలు తెలియజేశారు. శిభిరంలో రోగులు అధికంగాతరలివచ్చి వైద్య పరీక్షలు చేసుకున్నారు. అవసరమైన వారికి కంటి ఆపరేషన్లు చేయించడం జరుగుతుందని వివరించారు.

# గద్వాల నియోజకవర్గానికి సంబంధిత పలు అభివృద్ధి అంశాలపై

- ఇంచార్జీ మినిస్టర్ దామోదర్ రాజ నర్సింహ కి వినతి పత్రం అందచేసిన
- కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు తిరుపతయ్య



గద్వాల జిల్లా: నగర నిజం మార్చి 9 ప్రతినిధి(ఎర్రమను బాలరాజు)హైదరాబాద్ లోని శనివారం నాడు గద్వాల నియోజకవర్గ సంబంధిత వివిధ అంశాలపై ఇంచార్జీ మంత్రి దామోదర్ రాజ నరసింహని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జీ సరితమ్మ భర్త తిరుపతయ్య మర్యాద పూర్వకంగా కలిసి, గద్వాల నియోజకవర్గ పలు అభివృద్ధి పథకాలకు, గ్రామాలకు రోడ్డు రవాణా సౌకర్యాలు కల్పించాలని వినతిపత్రం అందజేసినారు.అనంతరం గద్వాల నియోజకవర్గం పరిధిలోని అసెంబ్లీ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడిన కార్యకర్తలకు కొంతమంది వ్యక్తుల ప్రమేయంతో ఇబ్బందులకు గురి చేయడం జరుగుతుందని అట్టి అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరడం జరిగింది

# మహిళలకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట

## - మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి-

- అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని విమానాశ్రయంలో రాష్ట్ర మహిళా మంత్రులను సన్మానించిన కోమటిరెడ్డి
- మహిళా మంత్రులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన కోమటిరెడ్డి వెంకటరెడ్డి







రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి):రేవంత్ రెడ్డి ప్రభుత్వం మహిళల సంక్షేమానికి పెద్ద పీట వేస్తుందని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ప్రకటించారు. మహిళల సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న తమ ప్రభుత్వం... రాష్ట్ర మంత్రివర్గంలో వారికి పెద్దపీట వేసినట్లు ప్రకటించారు. శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ విమానాశ్రయంలో రాష్ట్ర మంత్రులు కొండా సురేఖ, సీతక్క తో పాటు ఎంపీ కడియం కావ్య ను మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఘనంగా సన్మానించారు. వారికి శాలువాలు కప్పి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. మహిళల సంక్షేమం కోసం తమ ప్రభుత్వం నిర్విరామంగా కృషి చేస్తుందని చెప్పారు. ఇందులో భాగంగా రాష్ట్రంలో అధికారంలోకి రాగానే ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణానికి అనుమతి ఇచ్చిందని గుర్తు చేశారు.గతంలో కేసీఆర్ ప్రభుత్వం తమ క్యాబినెట్ లో మహిళలకు ఇలాంటి చోటు కల్పించ లేదని ఆయన గుర్తు చేశారు. అయితే రాష్ట్రంలో తమ ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు మంత్రివర్గంలో స్థానం కల్పించిన విషయాన్ని మర్చిపోరాదని కోమటిరెడ్డి వెంకటరెడ్డి గుర్తు చేశారు. మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుంది అన్న విషయాన్ని ఇది నిదర్శనమని ఆయన చెప్పుకొచ్చారు. ఈ నేపథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని తమ సహచర మంత్రులు కొండా సురేఖ, సీతక్క తో పాటు ఎంపీ కడియం కావ్యను సన్మానించుకోవడం ఆనందంగా ఉందన్నారు కోమటిరెడ్డి వెంకటరెడ్డి. ఈ సందర్భంగా వారికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.

# చట్ట సభల్లో బీసీ మహిళలకు 50% రిజర్వేషన్లు కల్పించాలి

## రాజ్యసభ సభ్యులు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య.



మెదక్ బ్యూరో నగర నిజం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలకు సమానంగా కల్పించాలని, బీసీ మహిళలకు మహిళా బిల్లులు కల్పించాలని జాతీయ అధ్యక్షులు రాజ్య సభ సభ్యుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. శనివారం విద్యానగర్ లోని బీసీ భవన్ నివాసంలో మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో మహిళ అభ్యున్నతికి మహిళా ల పై అత్యాచారాలు ఎక్కువయ్యాయని వీటిని రూపం ఆపడానికి వెంటనే మద్యపాన నిషేధాన్ని ప్రకటించాలని ఆయన తెలిపారు. అంతర్జాతీయంగా చూస్తే మహిళలు చైతన్యవంతులయ్యారని మహిళలకు సమాన కొను కల్పించాలన్నారు. ప్రపంచ వ్యాప్తంగా బీసీ మహిళలకు రిజర్వేషన్లు కల్పించాలని చట్టసభల్లో వారికి 50% రిజర్వేషన్ కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే మహిళా కన్వీనర్ రమాదేవి మాట్లాడుతూ మహిళలకు సమచిత న్యాయం కల్పించాలని ఆర్ కృష్ణయ్య బీసీ నినాదంతో రాజ్య సభ సభ్యునిగా ఉండటం సంతోషకరమని అలాగే ఆయన నాయకత్వంలో మహిళలకు 50 శాతం రిజర్వేషన్ కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పండరి గౌడ్, జాతీయ బీసీ మహిళా విభాగం అధ్యక్షురాలు రమాదేవి,జాతీయ బీసీ సంక్షేమ సంఘం స్టేట్ శివగౌడ్ తో పాటు రేణుక విజయలక్ష్మి లత మంజువాని తోపాటు తదితరులు పాల్గొన్నారు.

# మహిళా సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉంది

- మహిళా దినోత్సవ సందర్భంగా కోటి మంది మహిళలకు లబ్ధి చెందే పథకాలు
- నేడు సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభం
- మహిళలు అనుకుంటే సాధించనిది ఏదీ లేదు
- మహిళలను గౌరవించాలన్న సదుద్దేశంతో ఉచితంగా చీరల పంపిణీ
- మహిళలకు అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు
- కాంగ్రెస్ నియోజకవర్గ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి,



కూకట్పల్లి మార్చి 8,(నగర నిజం ప్రతినిధి నగేష్) :తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళా సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని శనివారం హౌసింగ్ బోర్డ్ కాలనీలోని ఎస్ఎస్ఆర్ కార్యాలయం వద్ద కేక్ కట్ చేసి అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్రంలోని మహిళలను కోటీశ్వరులు చేయాలన్న సదుద్దేశంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంక్షేమ పథకాలను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. మహిళలకు మేలు చేయాలన్న ఉద్దేశంతో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి రాగానే మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం, మహిళల పేరున ఇందిరమ్మ ఇల్లు, 200 యూనిట్ల కరెంట్ ఫ్రీ, 500 రూపాయలకే గ్యాస్ లాంటి పథకాలు అమలు చేస్తున్నారన్నారు. మహిళల హక్కుల కోసం 1908 సంవత్సరం మార్చి 8వ తేదీన అమెరికా దేశంలో మహిళలు తమకు ఉద్యోగాలలో సమాన అవకాశాలు, వేతనలు కావాలనీ డిమాండ్ చేస్తూ చేపట్టిన భారీ నిరసన ఉద్యమం చేపట్టారు. ఈ చారిత్రక నేపథ్యాన్ని పురస్కరించు కొని ప్రతి సంవత్సరం యావత్ ప్రపంచం మార్చి 8 తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటున్నారు.సమాన అవకాశాలు, స్వేచ్ఛ అందించగలిగితే మహిళలు పురుషులకు భిన్నంగా అన్ని రంగాల్లోనూ రాణిస్తారు. అకాశంలో సగమైన మహిళ ఆత్మగౌరవం కోసం, అభ్యున్నతి కోసం ప్రతీ ఒక్కరు పని చేయడమే నిజమైన నాగరికతగా భావించాలని స్పష్టం చేశారు. గృహిణిగా, శ్రమజీవిగా, ఉద్యోగిగా, ప్రజాప్రతినిధిగా, అన్ని రంగాల్లోనూ ప్రతిభావంతంగా పని చేస్తున్నా ఆమెకు తగిన గుర్తింపు రావడం లేదు. ఇప్పటికీ సమాన పనికి సమాన వేతనం దక్కడం లేదు. ప్రజాప్రతినిధులుగా స్థానం సంపాదించినా భర్తల చేతిలో కీలుబొమ్మలుగానే ఉన్నారు. మహిళల సమానత్వం ప్రచార ఆర్భాటాలకే తప్ప ఆచరణలో కానరావడం లేదు. నేటికీ మహిళగానూ, శ్రామిక మహిళగానూ, పౌరురాలిగానూ దోపిడీకి గురౌతూనే ఉంది. ఇన్ని సమస్యలున్నా కొందరు విజయం వైపు దూసుకెళ్తూ దేశానికి గర్వకారణంగా నిలుస్తున్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు బి సంజీవరావు, తూము మనోజ్ కుమార్, తూము వినయ్ కుమార్ ఓబీసీ సెల్ చైర్మన్, అక్బర్ బాయ్, మస్తాన్ రెడ్డి, సీనియర్ మహిళా నాయకురాలు రేష్మ, స్వరూప గౌడ్, స్వరూప ముదిరాజ్, కొమ్మ బాబురావు, రాజు ముదిరాజ్, రామకృష్ణారెడ్డి, నాయుడు, శ్రీకాంత్ గుప్తా, భారీ సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

# రాజీ మార్గమే రాజా మార్గం జిల్లాలోని 3,595 ప్రీ లిమిటేషన్ కేసులను

- జాతీయ లోక్ దాలత్ గొప్ప అవకాశాన్ని కేసులను రాజి మార్గం
- జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత




వనపర్తి జిల్లా : నగర నిజం మార్చి 9 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు)ఏండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న కేసుల పరిష్కారానికి జాతీయ లోక్ దాలత్ గొప్ప అవకాశాన్ని శనివారం నాడు ఇచ్చిందని వనపర్తి జిల్లా కోర్టు ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత తెలిపారు..వనపర్తి జిల్లా కోర్టులో లోక్ దాలత్ ను ప్రారంభించిన ప్రధాన న్యాయమూర్తి అంతర్జాతీయ మహిళా దినోత్సవం జిల్లా మహిళలందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా జడ్జ్ ఎం ఆర్ సునీత ప్రసంగిస్తూ ఏండ్లు గా పెండింగ్ లో ఉన్న సివిల్. క్రిమినల్ కేసులను వివాదాలను పరిష్కరించవచ్చు అన్నారు. లోకదాలత్ ద్వారా కోర్టుకు వేచ్చించే సమయాన్ని అదా చేసుకోవడమే కాకుండా. కోర్టు ఫీజు వాపస్ పొందవచ్చు అని చెప్పారు. ఏదైనా కేసు ఒక్కసారి లోక్ దాలత్ పరిష్కారం అయిందంటే అది శాశ్వత పరిష్కారమైనట్టే నని చెప్పారు. నేడు వనపర్తి జిల్లాలో లోక్ దాలత్ ఏడు బెంచ్ ల ద్వారా మొత్తం కేసులు6.266 పరిష్కరించినట్లు వనపర్తి జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం ఆర్ సునీత చెప్పారు. క్రిమినల్ కేసులు కాగా8 సివిల్ కేసులు 3,595 ప్రీ లిమిటేషన్ కేసులో ఉన్నట్లు చెప్పారు. చిత్రంలో జాతీయ లోక్ దాలత్ లో జిల్లా ప్రధాన న్యాయ సేవా అధికార సమస్త కార్యదర్శి వి. రజిని. ప్రిన్సిపల్ సీనియర్ సివిల్ కోర్ట్ జడ్జ్ కె. కవిత. ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. రవి కుమార్. సెకండ్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ వై. జానకి. ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జ్ బి. శ్రీలత. వనపర్తి జిల్లా పి పి బొమ్మిరెడ్డి గోపాల్ రెడ్డి. న్యాయమూర్తులు తదితరులు ఉన్నారు

# ఎస్సీ బాలికల వసతి గృహంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

- బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ ఆధ్వర్యంలో



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 9 ప్రతినిధి (ఎర్రమను బాలరాజు) వనపర్తి పట్టణంలోని శనివారం నాడు మహిళలు మహిళా దినోత్సవం రోజు మాత్రమే గౌరవింపడం కాదు ప్రతిరోజు గౌరవంగా బ్రతకడం ఆడపిల్లను పుట్టనిద్దాం చదవనిద్దాం ఎదగనిద్దాం అనే నినాదంతో ముందుకు వెళ్లాలని బిఆర్ఎస్ పార్టీ యువజన నాయకులు వజ్రాల రమేష్ పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎస్సీ బాలికల వసతి గృహంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వజ్రాల రమేష్ మాట్లాడుతూ. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి తల్లిదండ్రులకు తమ గ్రామానికి ఈ రాష్ట్రానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. అనంతరం కేక్ కట్ చేసి విద్యార్థినీలకు స్వీట్లు పంపిణీ చేసి పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ప్యాడ్లు పంపిణీ చేసి పదవ తరగతి పరీక్షలు బాగా రాయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వాడను పద్మ, కమలమ్మ, లక్ష్మి, జగన్, మోహన్ పాల్గొన్నారు .

# మైలార్ దేవ్ పల్లిలో దారి దోపిడీ దొంగల భరతం పట్టిన పోలీసులు





- ఇటీవల దారిదోపిడికి పాల్పడి 20 లక్షలు దోచుకున్న దొంగలు
- నిందితులు రాజస్థాన్ వాసులుగా గుర్తింపు
- రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ మీడియా సమావేశం

రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి): ఇంటి దొంగలను ఈశ్వరుడైనా పట్టుకోలేడు అన్నది పాత సామెత... ఎంతటి దొంగలనైనా సరే పోలీసులు ఇట్టే పట్టేస్తారు అన్నది నేటి సామెత. ఈ సామెతను నిజం చేసి చూపించారు మైలార్ దేవ్ పల్లి పోలీసులు. ఇటీవల రాజేంద్రనగర్ జోన్ పరిధి లోని మైలార్ దేవ్ పల్లి లో సంచలనం సృష్టించిన దారిదోపిడి కేసును పోలీసులు చేదించారు. ఈ మేరకు రాజస్థాన్ కు చెందిన ముగ్గురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు... దోపిడీకి గురైన 20 లక్షల చోరీ సొత్తు లో నుండి 18 లక్షల చోరీ సొత్తును రికవరీ చేశారు. ఈ మేరకు శనివారం నాడు ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో నిందితుల అరెస్టు వివరాలను మీడియాకు వెల్లడించారు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్. డీసీపీ చింతమనేని శ్రీనివాస్ కథనం ప్రకారం... ఇటీవల రాజేంద్రనగర్ జోన్ పరిధిలోని రాఘవేంద్ర నగర్ కాలనీకి చెందిన జితేందర్ బజాజ్ అనే వ్యాపారవేత్త 20 లక్షల రూపాయలను ద్విచక్ర వాహనంపై తీసుకెళ్తుండగా నలుగురు సభ్యుల ముఠా అటకాయించి దారిదోపిడికి పాల్పడింది. ఈ మేరకు పక్కా ప్రణాళికతో బైక్ పై వెళ్తున్న జితేందర్ బజాజ్ ను ఢీ కొట్టి అతని వద్ద ఉన్న 20 లక్షలు దోచుకుని పారిపోయారు నలుగురు దొంగల ముఠా. దీంతో బాధితుడు మైలార్ దేవ్ పల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బాధితుడు ఫిర్యాదు మేరకు రంగంలోకి దిగిన పోలీసులు నిందితుల ఆట కట్టించారు. అయితే జితేందర్ బజాజ్ కి సంబంధించిన ఎస్ఆర్ఎం ప్రాడక్ట్స్ పరిశ్రమ లో పనిచేసే సచిన్ స్వామి, ప్రశాంత్ ఇద్దరు ఈ చోరీకి ప్రధాన సూత్రధారులుగా పోలీసులు నిర్ధారించారు. యజమానికి టోకరా వేసి దోపిడీ చేయడానికి గడిచిన వారం రోజుల క్రితం వీరు రెక్కీ నిర్వహించినట్లు పోలీసుల విచారణలో తేలింది. ఈ మేరకు తమ స్నేహితులతో కలిసి దోపిడీకి స్కెచ్ వేశారు. ఈ నేపథ్యంలో మార్చి 4వ తేదీన జితేందర్ బజాజ్ బ్యాంకు నుండి 20 లక్షలు డ్రా చేసుకొని వస్తుండగా నిందితులు సచిన్, సీతారాం స్వామి, హేమంత్ శర్మ ముగ్గురు కలిసి కారుతో ఆయన బైకును ఢీకొట్టారు. కింద పడగానే అతని వద్ద ఉన్న 20 లక్షల నగదును దోచుకొని పలాయనం చిత్తగించారు. ఈ మేరకు కాటేదాన్ నుండి ఆదిలాబాద్, మహారాష్ట్ర మీదుగా నిందితులు రాజస్థాన్ కు పారిపోయినట్లుగా పోలీసులు గుర్తించారు. మహారాష్ట్ర బార్డర్ వరకు కారులో వెళ్లిన నిందితులు అక్కడ కారును వదిలేసి బస్సులో రాజస్థాన్ కు పారిపోయినట్లు రాజేంద్రనగర్ జోన్ డీసీపీ చింతమనేని శ్రీనివాస్ వెల్లడించారు. ఈ నేపథ్యంలో బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు నిందితులు సచిన్, సీతారాం స్వామి, హేమంత్ శర్మ ను అరెస్టు చేసినట్లు ఆయన వెల్లడించారు. పట్టుబడ్డ నిందితుల నుండి 18 లక్షల రికవరీ చేసినట్లు డీసీపీ చింతపల్లి నుండి శ్రీనివాస్ వెల్లడించారు. అయితే చాకచక్యంగా వ్యవహరించి దోపిడి ముఠా ఆట కట్టించిన పోలీసులను ప్రశంసించిన డీసీపీ చింతమనేని శ్రీనివాస్... వారికి రివార్డులు అందజేశారు.





# పాత్రికేయుని ఇంట మహిళా దినోత్సవ వేడుక

- ఆనందంగా నిర్వహించిన కుటుంబ సభ్యులు
- ఒకరికి ఒకరు శుభాకాంక్షలు తెలుపుకున్న కుటుంబ నారీమణులు
- అమ్మ ప్రేమ స్వచ్ఛమైన ప్రేమ
- తల్లిగా జన్మనిచ్చి అక్క చెల్లిగా ప్రేమను పంచి భార్యగా జీవితాన్ని ధారపోసి బిడ్డగా అనురాగం పంచేదే మహిళ



వికారాబాద్ జిల్లా ప్రతినిధి మార్చి 8 నగర నిజం : పాత్రికేయుని ఇంట మహిళా దినోత్సవ వేడుకను కుటుంబ సభ్యులు ఘనంగా జరుపుకున్నారు. కుటుంబంలోని మహిళలు అందరూ ఒకే వేదికపై చేరి తీయని మధురానుభూతులను పంచుకుంటూ మహిళలు అందరూ కలిసి ఆనందంగా కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు తినిపించుకుంటూ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. మాతృమూర్తులకు కన్న బిడ్డలు ప్రేమ పూర్వకంగా బహుమతులు అందజేసి ధన్యవాదాలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులు మాట్లాడుతూ మహిళా తల్లిగా లాలిస్తుంది, చెల్లిగా తోడుంటుంది, భార్యగా బాగోగులు చూస్తూ దాసిలా పనిచేస్తుందన్నారు. మహిళా అంతటి గొప్ప మానవ మూర్తికి మనసారా ధన్యవాదాలు చెప్పుకునే సమయం ఇదే. కనులు తెరిచిన క్షణం నుంచి బంధం కోసం బాధ్యత కోసం కుటుంబం కోసం అందరిని కనుపాపల తలచి ఆత్మీయత పంచి తన వారికోసం అహర్నిశలు కష్టించి, వారిని సహించి వారి భవిష్యత్తు గురించి తన ఇంటిని నందనవనం చేసే స్త్రీ మూర్తులకు ధన్యవాదాలు తెలియజేస్తూ అంతర్జాతీయ దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబ యజమాని వెంకటయ్య కుటుంబ మాతృమూర్తి హేమలత కొడుకు ప్రశాంత్ కోడలు పుష్పలత కూతురు మంజుల అల్లుడు శేఖర్ మనుమండ్లు మనమరాళ్లు పాల్గొన్నారు.

# ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యం

- నిరుపేదలకు మెరుగైన వైద్యం అందించాలి.
- కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆకస్మిక తనిఖీ
- జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్



మెదక్ బ్యూరో/ నగర నిజం, 08 మార్చి–2025 సరిపడా మందుల నిల్వలు అందుబాటులో ఉండాలి ప్రజల ఆరోగ్య సంరక్షణే ప్రభుత్వ లక్ష్యమని లిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ అన్నారు.శనివారం కొల్చారం మండలం రంగంపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ రాహుల్ రాజ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలోని ఓపీ వార్డు, ఐపీ వార్డు, ఏఎన్సీ క్లినిక్ ను, సందర్శించి, ఆరోగ్య కేంద్రంలో రోగులకు అందిస్తున్న వైద్య సదుపాయాలు, రోగుల వివరాల గురించి, వైద్యులు, నర్సులు, సిబ్బంది హాజరును అడిగి తెలుసుకున్నారు.అలాగే రోగులతో మాట్లాడి వారి ఆరోగ్యం గురించి ఆరా తీశారు. ఆరోగ్య కేంద్రంలో ఎప్పుడు చేరారు? ఏం అయ్యింది? ఆరోగ్య పరిస్థితి ఇప్పుడు ఎలా ఉంది? కేంద్రంలో అందించే భోజనం ఎలా ఉంది? మందులు సమయానుగుణంగా వేస్తున్నారా? టెస్టులకు వచ్చి ఎంతసేపు అవుతుంది? అని అడుగగా.. ఆరోగ్యం చాలా విలువైందని, ఎంతో జాగ్రత్తగా కాపాడుకోవాలని రోగులకు సూచించారు.తదుపరి ఆరోగ్య కేంద్రం పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ప్రతిరోజూ ఫాగింగ్ చేయించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.అదే విధంగా వైద్యులు, నర్సులు, సిబ్బంది అటెండెన్స్ రిజిస్టర్ లను, ఓపీ, ఐపీ రిజిస్టర్లను, మందుల నిల్వల రిజిస్టర్ లను పరిశీలించి, రక్త నమూనాలను అధిక సంఖ్యలో సేకరించి, వాటి రిపోర్ట్ లను సకాలంలో అందించాలని, ఓపీ సేవలను మరింతగా పెంచేందుకు కృషి చేయాలన్నారు. యాంటీబయోటిక్స్, పాము కాటు మందులు, తదితర ఔషధ నిల్వలను సరిపడా అందుబాటులో ఉంచాలని, రోగులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా మెరుగైన వైద్యం అందించాలని వైద్యులు, నర్సులకు సూచించారు.ఈ తనిఖీలో సంబంధిత అధికారులు, వైద్యులు, నర్సులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ ఫుట్బాల్ అకాడమీ ఆధ్వర్యంలో మెదక్ అవుట్డోర్ స్టేడియం నందు జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు స్పోర్ట్స్ కిట్స్ పంపిణీ




మెదక్ బ్యూరో /నగర నిజం, 08 మార్చి–2025.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి లక్ష్మి శారద గారు హాజరై విద్యార్థులతో సరదాగా ఫుట్బాల్ ఆడారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలోఆమె మాట్లాడుతూ మహిళలు సాధించిన విజయాలు – వారికి ఉన్న అడ్డంకులు, అనుభవిస్తున్న సమస్యలు వాటి పరిష్కారం ఆలోచించడానికి ఏర్పాటు చేసే కార్యక్రమమే ఈ మహిళా దినోత్సవం అన్నారు. ఇక్కడున్న క్రీడాకారులను స్ఫూర్తిగా తీసుకొని వచ్చేసారి మరింతమంది క్రీడాకారులు జాతీయ స్థాయిలో రాణించాలని అన్నారు. భవిష్యత్తులో ఏం సాధించాలనే విషయమై మీకంటూ ఒక కలల పుస్తకాన్ని ఏర్పాటు చేసుకోవాలన్నారు. మీ కాళ్ళ మీద మీరు నిలబడే లాగా మీకంటూ ఒక వ్యక్తిత్వాన్ని ఏర్పాటు చేసుకోవాలని అన్నారు. మీ ఆర్థిక మరియు భావ స్వాతంత్రం మీ చేతుల్లో ఉండేలాగా మిమ్మల్ని చూసి మీ తల్లిదండ్రులు గర్వపడాలి. మీ మీద నిర్ణయాధికారం స్వేచ్ఛ మీకు ఇవ్వగలగాలి ఆ రకమైన స్థాయికి మీరు ఎదగాలని అన్నారు. ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ కార్యదర్శి నాగరాజు మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారి సహకారంతో బేటి బచావో – బేటి పడావో కార్యక్రమంలో అన్ని క్రీడలలో జాతీయస్థాయిలో రాణించిన జిల్లా క్రీడాకారులకు(బాలికలు మరియు మహిళలలకు) స్పోర్ట్స్ కిట్స్ అందజేశామన్నారు. చేగుంట, నర్సాపూర్, తూప్రాన్, మనోహరాబాద్, కౌడిపల్లి, మెదక్ మరియు పాపన్నపేట మండలాల నుండి సాఫ్ట్ బాల్, హ్యాండ్ బాల్, ఫుట్బాల్, క్రికెట్, జిమ్నాస్టిక్స్, వాలీబాల్ మరియు అథ్లెటిక్స్ క్రీడలలో మెదక్ జిల్లా తరపున ఎంపికై జాతీయస్థాయి పోటీలలో మంచి ప్రావీణ్యం కనబడుచారన్నారు. జిల్లా యువజన మరియు క్రీడా శాఖ అధికారి దామోదర్ రెడ్డి మాట్లాడుతూ గౌరవ కలెక్టర్ గారి సహకారంతో ఫుట్బాల్ క్రీడాకారులు నిత్యం శిక్షణ పొందడానికి ఇప్పటికే 8 టిప్పర్ల ఇసుకను ఫుట్బాల్ గ్రౌండ్లో వేయడం జరిగిందన్నారు. తద్వారా ఫుట్బాల్ ఆడేందుకు క్రీడాకారులకు అనుకూలంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం (స్త్రీ మరియు శిశు సంక్షేమ శాఖ) జిల్లా మిషన్ సమన్వయకర్త సంతోష, నిర్వాహకులు మెదక్ ఫుట్బాల్ అకాడమీ అధ్యక్ష కార్యదర్శులు వంశీకృష్ణ, వినయ్ సభ్యులు రామచందర్, ప్రశాంత్ ఉమ్మడి మెదక్ జిల్లా ఫుట్బాల్ అసోసియేషన్ బాధ్యులు గోపాల్ గౌడ్, బాలకృష్ణ రామ్ చందర్ వ్యాయామ ఉపాధ్యాయులు శ్రీనివాస్ రావు, శ్యాం సుందర్ శర్మ, మహిపాల్, రాజేందర్, డ్నా నరేష్, శ్యామ్, దేవేందర్ రెడ్డి, గోవర్ధన్, మెదక్ స్పోర్ట్స్ ఫౌండేషన్ అధ్యక్షులు జుబేర్ మరియు ఉపాధ్యక్షులు ఎం ఎల్ ఎన్ రెడ్డి శిక్షకులు ప్రకాష్ మరియు స్టేడియం బాధ్యులు సాయిబాబ పాల్గొన్నారు.

# మదనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం

- గుర్తుతెలియని వాహనం ఢీకొని గుర్తుతెలియని వ్యక్తి మృతి
- మృతుడి శరీరంపై అమ్మ, అన్న, అక్క అనే పచ్చబొట్టు



రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి):రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలంలోని మదనపల్లి వద్ద ఘోర రోడ్డు ప్రమాదం సంభవించింది. శుక్రవారం రాత్రి జరిగిన ఈ రోడ్డు ప్రమాదంలో గుర్తుతెలియని వ్యక్తి దుర్మరణం చెందాడు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఈ ప్రమాదం జరిగిన శంషాబాద్ రూరల్ ఇన్స్పెక్టర్ నరేందర్ రెడ్డి శనివారం నాడు వెల్లడించారు. సీఐ నరేందర్ రెడ్డి కథనం ప్రకారం... శంషాబాద్ మండలం లోని మదనపల్లి వద్ద శుక్రవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో ఓ గుర్తు తెలియని వ్యక్తి అక్కడికక్కడే మృత్యువాత వాతపడ్డాడు. ప్రమాదం నేపథ్యంలో మృతుడి శరీరం గుర్తుపట్టడానికి వీలులేని రీతిలో నుజ్జు నుజ్జు అయింది. మరోవైపు ప్రమాదం దాటికి మృతుడి వంటిపై ఎలాంటి దుస్తులు లేకుండా చిరిగిపోయాయి. సమాచారం అందుకున్న వెంటనే ఘటనా స్థలాన్ని సందర్శించిన పోలీసులు.... మృతదేహాన్ని స్వాధీనం చేసుకొని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతోనే ఈ ప్రమాదం జరిగినట్లుగా సీఐ నరేందర్ రెడ్డి వెల్లడించారు. అయితే మృతుడు ఎవరన్నది ఇంకా తేలనప్పటికీ భిక్షాటకుడై ఉంటాడని భావిస్తున్నట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. మృతుడి శరీరంపై అమ్మ, అన్న, అక్క అని పచ్చబొట్టు వేసి ఉన్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు సీఐ నరేందర్ రెడ్డి తెలిపారు.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE

# గూడూరు గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం వేడుకలు

● మహిళలను సన్మానించిన మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా



షాద్నగర్ ప్రతినిధి మార్చ్ 8 నగరంనిజం: కొత్తూరు మండల పరిధి లోని గూడూరు మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ కార్యాలయం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని గ్రామ పంచాయతీ కార్యాలయం మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఉపసర్పంచ్ దయానంద్ గుప్తా మాట్లాడుతూ. మహిళలను ప్రతి ఒక్కరూ గౌరవించాలని ఆడవాళ్లు ప్రతి రంగంలో ముందుకు దూసుకుపోతరని తెలిపారు ఈ కార్యక్రమంలో మాజీ వార్డు సభ్యులు, అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కండి - ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ -

● కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసిన కాంగ్రెస్ నేతలు

● ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ లో చేరిన పలువురు యువత

రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి):త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కాంగ్రెస్ శ్రేణులకు దిశా నిర్దేశం చేశారు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్. పార్టీ నాయకుల మధ్యలో విభేదాలను పక్కనపెట్టి కాంగ్రెస్ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పిలుపునిచ్చారు. శనివారం నాడు కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్ ఆధ్వర్యంలో గ్రామానికి చెందిన పలువు సీనియర్ కాంగ్రెస్ నేతల బృందం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు యువకులు మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్,కాంగ్రెస్ సీనియర్ నేత గుంటి ప్రవీణ్ అలియాస్ మిట్టు, 16వ వార్డు అధ్యక్షుడు నీరటి నరసింహ సారథ్యంలో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్... త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. పార్టీలో వ్యక్తిగత విభేదాలను పక్కనపెట్టి ఎన్నికల్లో కాంగ్రెస్ విజయమే లక్ష్యంగా పెట్టుకొని సమిష్టిగా కృషి చేయాలన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం కొనసాగిస్తున్న ప్రజా సంక్షేమ పథకాలను గూర్చి ప్రజలకు వివరించాలని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సూచించారు. ప్రభుత్వ పథకాలను వివరిస్తూ గ్రామాల్లో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు పార్టీ బలోపేతం కోసం చేపట్టాల్సిన చర్యల గూర్చి ఈ సందర్భంగా కాంగ్రెస్ నేతలు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తో చర్చించారు.



● ఎమ్మెల్యేలు ఘనంగా సన్మానించిన ప్రసన్న లింగం యాదవ్

ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కొత్వాల్ గూడ మాజీ సర్పంచ్ ప్రసన్న లింగం యాదవ్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నేతలు సుందర్, శేఖర్ గుప్తా, గుంటి ప్రవీణ్ కుమార్, సి రాజేష్, పత్తి నరసింగరావు, గంధం శ్రీశైలం, జి రవీందర్, అల్వాల అంజయ్య, సత్తయ్య యాదవ్, షాబుద్దీన్, అన్వర్, శివకుమార్, మహిపాల్, ఈశ్వర్ గౌడ్, దుడ్డు సత్తయ్య, రామచంద్రయ్య, బిక్షపతి, పవన్, పీటర్, థామస్, డాని, కృష్ణ, దాసు, యువజన కాంగ్రెస్ నేతలు మహేష్ యాదవ్, పూర్ణచందర్, శ్రీను యాదవ్, దేవదాస్, సుబ్బారెడ్డి, సురేష్, జొన్న, తేజ, శ్రీకాంత్, విజయ్, శివ తదితర పార్టీ నేతలు కార్యకర్తలు పాల్గొన్నారు.



# తిరుమల అపార్ట్మెంట్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు















యూసఫ్‌గూడ/(నగరనిజం ప్రతినిధి) మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని యూసఫ్ గూడలోని తిరుమల అపార్ట్మెంట్‌లో మహిళలు ఆనందోత్సాహాల మధ్య వేడుకలను ఘనంగా నిర్వహించారు. అపార్ట్మెంట్‌లో నివసించే మహిళలంతా ఉత్సాహంగా పాల్గొని, మహిళా దినోత్సవ ప్రత్యేకతను వివరించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ, మహిళా దినోత్సవం వారి గొప్పతనాన్ని, సాధనలను, సమాజంలో వారి కీలక పాత్రను చాటిచెప్పే రోజు అని తెలియజేశారు. ఈ ప్రత్యేక దినం, ప్రతి మహిళా తమ స్వతంత్రతను, సామర్థ్యాన్ని, మరియు స్ఫూర్తిని ప్రదర్శించే అవకాశాన్ని కల్పిస్తుందని అభిప్రాయపడ్డారు. సమాజంలో మహిళలు ఎప్పుడూ ప్రధాన భూమిక పోషిస్తున్నారని, ఆర్థిక, రాజకీయ, సాంస్కృతిక రంగాల్లో వారు చేసిన కృషి అందరికీ ఆదర్శంగా నిలుస్తుందని మహిళలు ప్రస్తావించారు. కుటుంబం, ఉద్యోగం, సమాజ సేవలో మహిళలు ఎంతో శ్రమిస్తున్నారని, వారి శక్తి మన దేశాభివృద్ధికి సహకరిస్తుందని గుర్తుచేశారు. ఈ వేడుకలో పాల్గొన్న మహిళలు, సమాజంలో సమానత్వం స్థాపించేందుకు, మహిళల సాధికారతను ప్రోత్సహించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళల గౌరవం, సమానత్వం, అవకాశాలు వర్గ, వర్ణ భేదాలు లేకుండా అందరికీ అందుబాటులో ఉండాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు మహిళా ప్రతినిధులు మాట్లాడుతూ, మహిళా సాధికారతను మరింత పెంపొందించేందుకు, వారికి సమాన అవకాశాలు కల్పించేందుకు సమాజం ముందడుగు వేయాలని కోరారు. మహిళల శక్తిని, ప్రతిభను ప్రతి రోజు గుర్తించి గౌరవించడం అందరి బాధ్యత అని హితవు పలికారు. ఈ వేడుకలో మహిళలు కేరింతలు హర్షధ్వానాలు చేస్తూ, మహిళా దినోత్సవ ప్రత్యేకతను చాటిచెప్పారు.

# పురుషులతో సమానంగా స్త్రీలు గౌరవించబడాలి - ఐహెచ్ఎం హెడ్ రచన అగశే -

## శంషాబాద్ నోవాటెల్ హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

## సాంప్రదాయ దుస్తులతో క్యాట్ వాక్ తో అదరగొట్టిన మహిళలు

## వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలతో కలిసి కేక్ కట్ చేసిన రచన అగశే













రాజేంద్రనగర్, మార్చి 8(నగరనిజం ప్రతినిధి):మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు అనే అంశాన్ని పక్కనపెట్టి పురుషులతో సమానంగా మహిళలు గౌరవించబడాలని ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ హెడ్ రచన అగశే అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల్లో మహిళలు రాణించినప్పుడే మహిళా సాధికారత సాధ్యమని ఆమె అభిప్రాయపడ్డారు. శనివారం నాడు అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని శంషాబాద్ విమానాశ్రయం సమీపంలోని నవాటెల్ హొటల్ మేనేజ్మెంట్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు హైదరాబాద్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ హొటల్ మేనేజ్మెంట్ హెడ్ రచన అగశే ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ నేపథ్యంలో వివిధ రంగాల్లో పనిచేస్తున్న మహిళలు,యువతులు ఒక్కచోటకు చేరి వేడుకల్లో తమ అభిప్రాయాలను పంచుకున్నారు. ఈ సందర్భంగా వేడుకల్లో భాగంగా వివిధ రాష్ట్రాలకు చెందిన మహిళా ఉద్యోగులు సంప్రదాయ దుస్తులు ధరించి క్యాట్ వాక్ లో పాల్గొన్నారు. సాంస్కృతిక కార్యక్రమాలతో ఎంజాయ్ చేశారు. అనంతరం మహిళలంతా సామూహికంగా కేక్ కటింగ్ లో పాల్గొన్నారు. ఈ మేరకు మహిళల తో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు ఐహెచ్ఎం హెడ్ రచనా అగషే. ఈ సందర్భంగా మాట్లాడిన రచన అగశే... మహిళలకు33 శాతం రిజర్వేషన్లు అని కాకుండా పురుషులతో సమానంగా మహిళలు గౌరవించబడాలన్నారు. పురుషులతో సమానంగా మహిళలు గౌరవించబడ్డప్పుడే అనుకున్న లక్ష్యం నెరవేరుతుంది అన్నారు. ఇప్పటికే రాజకీయ, వైద్య, హొటల్ మేనేజ్మెంట్ ఇలా అనేక రంగాల్లో మహిళలు రాణిస్తున్నారని ఆమె గుర్తు చేశారు. మహిళల్లో చైతన్యం రావడంతో అన్నిచోట్ల మహిళలకు పురుషుల నుండి మంచి సపోర్ట్ లభిస్తోందని రచన ఆగసే పేర్కొన్నారు. మహిళలు ఇంకా అభివృద్ధి చెందాలంటే నిరక్షరాస్యత నిర్మూలన ఎంతో అవసరం అన్నారు. నేటి సమాజంలో పురుషులతో సమానంగా మహిళలు రాణిస్తున్నారని హైదరాబాద్ నోవాటెల్ హొటల్ మేనేజర్సుక్వీర్ సింగ్ అభిప్రాయపడ్డారు. అన్ని రంగాల్లో మహిళలు రాణిస్తుండడం శుభసూచకం అన్నారు. హొటల్ మేనేజ్మెంట్ రంగంలో మహిళలు బాగా రాణిస్తున్నారని సుఖ్వీందర్ సింగ్ ప్రశంసించారు.

# వికలాంగుల ప్రతినిధ్యం కోసం సంతకాల సేకరణ

జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళ దినోత్సవం- సంతకాల సేకరణ



వనపర్తి జిల్లా: నగర నిజం మార్చి 9 ప్రతినిధి(ఎర్రమను బాలరాజు) వనపర్తి పట్టణంలోని శనివారం నాడు సిపిఐ పార్టీ కార్యాలయంలోని ఘనంగా మహిళల దినోత్సవం జరుపుకోవడం జరిగింది ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో వికలాంగులకు ప్రాతినిధ్యం కోసం చట్ట సాధనకై సంతకాల సేకరణబడ్జెట్లో పెన్షన్ పెంపు కోసం నిధులు కేటాయించాలి.తెలంగాణ రాష్ట్రంలో ఉన్న గ్రామపంచాయతీ. మున్సిపాలిటీ మండల పరిషత్ జిల్లా పరిషత్తులలో ఇద్దరు వికలాంగులను నామినేట్ చేయడానికి వీలుగా ప్రత్యేక చట్టం చేయాలని వనపర్తి జిల్లా వికలాంగుల మహిళా విభాగం కన్వీనర్ పి భాగ్యలక్ష్మి అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా సంతకాల సేకరణ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా కమిటీ సభ్యులు మంగమ్మ నాగమ్మ పార్వతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# హయత్ నగర్ కోర్టులో జాతీయ ప్రజా న్యాయ పీఠం : బొడ్డు బిక్షపతి గౌడ్



హయత్ నగర్/నగరనిజం: హయత్ నగర్ కోర్టులో జాతీయ ప్రజా న్యాయ పీఠం నిర్వహించడం జరిగింది. ఈ జాతీయ ప్రజా న్యాయ పీఠం లో ప్రజలు అధిక సంఖ్యలో పాలుగొని రాజి పడదగ్గ కేసులను మొత్తం 3946 కేసు లను రాజి కుదుర్చుకొవడం జరిగింది.ఈ జాతీయ ప్రజా న్యాయ పీఠం లో 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా,లక్ష్మణరావు హయత్ నగర్ కోర్ట్ బార్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్,జనరల్ సెక్రెటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బండి నరేష్, భార్గవి, మేకల సతీష్,ఈశ్వర్,యాదయ్య రాజేష్, కోర్టు సూపరిండెంట్. ధార రాములు, శారద,సాంబశివరావు, వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు, ప్రభాకర్ గౌడ్, రామ్మోహన్, సత్యనారాయణ, ప్రవీణ్,నర్సింగ్ రావు, హయత్ నగర్ సిఐ నాగరాజుగౌడ్, అబ్దుల్లాపూర్ సిఐ బి అంజిరెడ్డి,ఏపీపీ లావణ్య కుమార్ మొదలగు వారు పాలుగోన్నారు.

# రెడ్డి బిజినెస్ గ్రూప్ మహిళా జేపీసీ ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు




కర్మన్‌ఘాట్/నగర నిజం : రెడ్డి బిజినెస్ గ్రూప్ రాష్ట్ర మహిళా రెడ్డి అధ్యక్షురాలు డీకే వసంత రెడ్డి ఆధ్వర్యంలో కర్మన్ఘాట్ లోని సింధూర బ్యాంక్విట్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు శనివారం నాడు ఎంతో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ వేడుకలకు కంటెస్టెడ్ ఎంపీ పట్నం సునీత మహేందర్ రెడ్డి పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆమె వివిధ రంగాల్లో విశిష్ట సేవలందించిన రెడ్డి మహిళలను ఘనంగా సన్మానించి జ్ఞాపకాలను అందజేశారు. ఈ సందర్భంగా సునీత మహేందర్ రెడ్డి మాట్లాడుతూ అందరికీ ఉమెన్స్ డే శుభాకాంక్షలు తెలియజేశారు. మహిళలకు జరుగుతున్న అన్యాయాలను ఎదుర్కోవాలంటే చట్టసభల్లో తమకు సముచిత స్థానం ఉండాలని అన్నారు. ఒక మహిళా దినోత్సవం నాడే సంబరాలు చేసుకోవడమే కాకుండా ఎల్లప్పుడు ప్రతి మహిళకు కష్టమొస్తే తోడుండాలని సూచించారు. మహిళలు ఇప్పటికీ వివక్షతకు గురవుతున్నారని అన్నారు. మహిళా అభ్యున్నతికి అందరు పోరాడాలని పిలుపునిచ్చారు. తదనంతరం డీకే వసంత రెడ్డి మాట్లాడుతూ ముందుగా మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ప్రతి సంవత్సరం ఇంతే ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహిస్తున్నామని అన్నారు. ఆర్ బి జి ద్వారా ఈ విధంగా మహిళా దినోత్సవ వేడుకలు జరుపుకోవడం వల్ల వివిధ రంగాలలో ఉన్న మహిళలు ఒకచోట చేరి ఒకరికొకరు పరిచయం చేసుకోవడం జరుగుతుందన్నారు. దీనివల్ల వారు తమ రంగంలో రానిస్తారని పేర్కొన్నారు. ఇలా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వారికి సత్కారాలు చేయడంతో వారికి ప్రోత్సాహం అందించినట్లు అవుతుందన్నారు. ఎలాంటి విరాళాలు లేకుండా తామే స్వచ్ఛందంగా డబ్బులను సమకూర్చుకొని ఈ మహిళా దినోత్సవ వేడుకలనే కాకుండా అన్ని కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. ఈ వేడుకలను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ వేడుకల్లో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు, మహిళలు కోలాటాలతో అందరిని ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో జయసుధ రెడ్డి, ఊర్మిళా రెడ్డి, శ్రీలత రెడ్డి, సంధ్యారెడ్డి, చందనా రెడ్డి,విజిత రెడ్డి, పద్మజా రెడ్డి, సురేఖ రెడ్డి, లతా రెడ్డి, స్వాతి రెడ్డి, గీతారెడ్డి, కవిత రెడ్డి, ఆర్బీజీ అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, లోకేందర్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, బద్దూరి వెంకటేశ్వర రెడ్డి, వీరారెడ్డి మొదలగువారు పాల్గొన్నారు.

# రాజీమార్గమే రాజమార్గం

## మొత్తం 3946 కేసులు రాజీ

## హయత్‌నగర్14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా



హయత్ నగర్/నగరనిజం: హయత్ నగర్ కోర్టులో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించారు. జాతీయ లోక్ అదాలత్‌లో 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా నేతృతంలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్ని రాజీ పడ్డారు. ఆనంతరం 14వ మెట్రోపాలిటన్ మెజిస్ట్రేట్ సల్మా ఫాతిమా మాట్లాడుతూ...మొత్తం 3946 కేసులను రాజీ కుదుర్చుకొవడం జరిగిందిని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు ,లక్ష్మణరావు, హయత్ నగర్ కోర్ట్ బార్ అధ్యక్షులు బొడ్డు బిక్షపతి గౌడ్,జనరల్ సెక్రెటరీ నందుటి సంతోష్ కుమార్ గౌడ్, జాయింట్ సెక్రెటరీ బండి నరేష్, భార్గవి, మేకల సతీష్,ఈశ్వర్,యాదయ్య రాజేష్, కోర్టు సూపరిండెంట్. ధార రాములు, శారద, సాంబశివరావు, వెంకటేశ్వర్లు, సీనియర్ న్యాయవాదులు, ప్రభాకర్ గౌడ్, రామ్మోహన్, సత్యనారాయణ, ప్రవీణ్,నర్సింగ్ రావు, హయత్‌నగర్ సిఐ నాగరాజుగౌడ్, అబ్దుల్లాపూర్ సిఐ బి.అంజిరెడ్డి,ఏపీపీ లావణ్య కుమార్,సిబ్బంది తదితరులు పాల్గోన్నారు.

# భాస్కర్ రెడ్డి నేచురల్ హనీ సెంటర్‌లో స్వచ్ఛమైన, రుచికరమైన తేనె లభ్యం




కర్మన్ఘాట్/నగర నిజం : రెడ్డి బిజినెస్ గ్రూప్ మహిళా జేఏసీ ఆధ్వర్యంలో కర్మన్ఘాట్ లోని సింధూర బ్యాంక్విట్ హాల్ లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా ఎల్బీనగర్ చౌరస్తా నుండి సరూర్ నగర్ వెళ్లే దారిలో ఏఎన్ఆర్ శకుంతల అపార్ట్మెంట్స్ లో ప్రొప్రైటర్ నరేష్ రెడ్డి నేతృత్వంలో ఏర్పాటు చేసిన భాస్కర్ రెడ్డి నేచురల్ హనీ తమ స్టాల్ ను ఏర్పాటు చేసింది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ నరేష్ రెడ్డి మాట్లాడుతూ మా వద్ద నల్లగొండ జిల్లాలోని చెట్ల చెన్నారం విలేజ్ లో తీసిన స్వచ్ఛమైన, రుచికరమైన అందుబాటు ధరల్లో తేనె లభిస్తుందని అన్నారు. ఎలాంటి కెమికల్స్ కలపమని తేనతుట్టెల నుంచి తీసిన స్వచ్ఛమైన తేనెను విక్రయిస్తున్నట్లు తెలిపారు. దీనికి ఎలాంటి వాలిడిటీ అనేది ఉండదు, గడ్డ కట్టదు, రంగు, రుచి మారదని ఎన్ని సంవత్సరాలైనా స్వచ్ఛంగా ఉంటుందని అన్నారు. నల్గొండ జిల్లాలో కూడా మా భాస్కర్ రెడ్డి నాచురల్ హనీ లభిస్తుందని అన్నారు. ఎవరికైనా కావాలనుకుంటే హైదరాబాదులో ఎక్కడైనా ఉచిత హోమ్ డెలివరీ చేస్తామని అన్నారు. కావున అందరూ ఈ ఆరోగ్యకరమైన తేనెను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేస్తూ మరిన్ని వివరాల కొరకు 8106666644 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు.

# న్యూ ఫరాష కేఫ్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన హలీం లభ్యం



ఎల్బీనగర్ /నగర నిజం : ఎల్బీనగర్ మెట్రో స్టేషన్ నుండి ఎల్బీనగర్ చౌరస్తా వెళ్లే దారిలో మౌమదియా మసీద్ కాంప్లెక్స్ లో ప్రొప్రైటర్ మొహమ్మద్ షౌకత్ అలీ నేతృత్వంలో ఏర్పాటు చేసిన న్యూ ఫరాష కేఫ్ లో రంజాన్ సందర్భంగా రుచికరమైన చికెన్ హలీం లభిస్తుంది. ఈ సందర్భంగా ప్రొప్రైటర్ మహమ్మద్ షౌకత్ అలీ మాట్లాడుతూ మా వద్ద అనుభవం గల చెఫ్స్ తో సరికొత్త రుచితో, ప్యూర్ నెయ్యితో, సేంద్రియ మసాలా దినుసులతో, కాజు పిస్తా మిశ్రమాలతో తయారైన చికెన్ హలీం అందుబాటు ధరల్లో లభిస్తుందని తెలిపారు. మా దగ్గర నార్మల్ చికెన్ హలీం, చికెన్ 65 ఒక ఎగ్ తో స్పెషల్ హలీం లభిస్తుందని అన్నారు. అదే విధంగా హలీంతో పాటు ఫాస్ట్ ఫుడ్, బేకరీ ఐటమ్స్, స్నాక్స్, ఇరానీ చాయ్, బాగారా రైస్, దాల్ రైస్ సరికొత్త రుచులతో లభిస్తాయని అన్నారు. కావున ఒక్కసారి ఇక్కడికి విచ్చేసి మా రుచులను ఆస్వాదించాలని కోరారు. మరిన్ని వివరాల కొరకు 95733 04884 నెంబర్ కు సంప్రదించాల్సిందిగా కోరారు. అలాగే మా మరో బ్రాంచ్ బంజారాహిల్స్ లోని రోడ్ నెంబర్ 10 లో ఉంటుందని అన్నారు. ఇక్కడ రంజాన్ సందర్భంగా ఎంతో రుచికరమైన హలీం విక్రయిస్తారని రెగ్యులర్ గా వచ్చి మేము ఆస్వాదిస్తున్నామని, ఇది ఆరోగ్యానికి ఎంతో మంచిదని కావున మీరు కూడా వచ్చి వీరి రుచిని ఆస్వాదించాలని అక్కడికి రెగ్యులర్ గా వచ్చే కస్టమర్లు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.

# మహిళలల కృషి లేకుండా సమాజాభివృద్ధి లేదు: కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్

### మహిళా దినోత్సవం సందర్భంగా పారిశుద్ధ్య కార్మికులకు చీరల పంపిణీ



బడంగ్పేట్ మార్చి 8 (నగరనిజం) మహిళల కృషి లేకపోతే కుటుంబమే కాదు, సమాజం కూడా అభివృద్ధి సాధించలేదని హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ గారు పేర్కొన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సుజాత నాయక్ గారి ఆధ్వర్యంలో హస్తినాపురం డివిజన్ వార్డు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలను నిర్వహించారు. పారిశుద్ధ కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సుజాత నాయక్ గారు మాట్లాడుతూ.. మహిళలు కుటుంబ బాధ్యతలో ఎంతో శ్రమిస్తారని, వారి శ్రమకు తగిన గుర్తింపు లభించడం లేదన్నారు. కానీ తల్లిగా పిల్లల సంరక్షణ బాధ్యత నుంచి అంతరిక్షంలో పరిశోధనల దాకా నేడు మహిళలు ఎదిగారని గుర్తు చేశారు. ఆర్థిక, సామాజిక, రాజకీయ రంగాలలో మహిళలు మరింతగా రాణించాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షులు దెండి శశిధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డ సత్యనారాయణ, ఎంటమాలజీ ఏఈ, మహిళా నాయకురాళ్లు మమత, రేణుక, భాను, మణిశ్రీ, నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, దాము మహేందర్ యాదవ్, గుర్రం చంద్రశేఖర్, అంతటి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతగా మెలుగుతూ విధులను మరింత సమర్ధవంతంగా నిర్వహించాలి

## మీర్ పేట్ సీఐ కె. నాగరాజు




బడంగ్పేట్ మార్చి 8 (నగరనిజం) ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మీర్పేట పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న మహిళా పోలీస్ సిబ్బందితోపాటు ఔట్సోర్సింగ్ విభాగంలో పని చేస్తున్న ఇతర మహిళా సిబ్బందిని సీఐ నాగరాజు, డిటెక్టివ్ ఇన్స్పెక్టర్ గౌరు నాయుడుతో కలిసి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా సిఐ నాగరాజు మాట్లాడుతూ విధి నిర్వహణలో క్రమశిక్షణతో మెలుగుతూ ఎల్లవేళలా అప్రమత్తంగా ఉంటూ ఉద్యోగరీత్యా మంచి పేరును సాధించుకోవాలని మహిళలు అన్ని రంగాలలో రాణించాలని అప్పుడే వారికి పూర్తి స్వేచ్ఛ ఉంటుందని ఆయన అన్నారు. ముఖ్యంగా మహిళలు పోలీసు విభాగంలో ఉద్యోగరీత్య పని చేయాలంటే ధైర్యము, క్రమశిక్షణతో కూడిన రిస్కు చేయాల్సి ఉంటుందని ఆయన తెలిపారు. మీర్పేట పోలీస్ స్టేషన్లో మహిళా పోలీసులను వారికి ఎటువంటి ఇబ్బందులు ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు కె .సుధాకర్, జి శ్రీనివాస్ రెడ్డి ఎం సారంగపాణి ఎం. రాజశేఖర్, సిహెచ్.చంద్రశేఖర్ ఏఎస్ఐలు, హెడ్ కానిస్టేబుల్స్, కానిస్టేబుల్స్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సరూర్నగర్ చెరువు కట్టపై బ్రిడ్జి ఏర్పాటు కలను నెరవేరుస్తా: కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి



దిల్సుఖ్నగర్ మార్చ్ 8 (నగర నిజం)ఎల్బీనగర్ నియోజకవర్గం లింగోజిగూడ డివిజన్ పరిధిలోని సరూర్నగర్ చెరువు కట్టపై ప్రియదర్శిని పార్క్ వద్ద ఐ లవ్ లింగోజిగూడ కార్యక్రమంలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు లింగోజిగూడ డివిజన్ ప్రజలందరినీ అభివృద్ధిలో భాగస్వామ్యులుగా చేసి వారందరని సన్మానించిన స్థానిక కార్పొరేటర్ దరిపల్లి రాజశేఖర్ రెడ్డివారు మీడియాతో మాట్లాడుతూ ప్రజల ఆశీస్సులతో ప్రజలు కట్టే టాక్స్ తో తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పరుస్తున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. లింగోజిగూడ డివిజన్ ప్రాంతంలో పుట్టాను ఇక్కడే పెరిగాను ఇక్కడే చదువుకున్నాను ఈ ప్రాంత సమస్యలపై అవగాహన ఉన్నది కాబట్టి అభివృద్ధి చాలా చేశాను. లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ గా గెలిచి కాంగ్రెస్ పార్టీకి మొదటి విజయం ప్రారంభమై రాష్ట్రంలోనే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చేలా చేశామంటే కార్యకర్తల కృషి ఎంతో గొప్పదని ఆయన అన్నారు. ఎంతోమంది ఎమ్మెల్యేలు వస్తున్నారు పోతున్నారు ఈ సరూర్నగర్ కట్టపై ఒక బ్రిడ్జి నిర్మాణం చేయలేకపోయారని ఆయన ఆవేదన చెందారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆశీస్సులతో 10 కోట్ల రూపాయలతో బ్రిడ్జి నిర్మాణం చేసి ముఖ్యమంత్రిచే ప్రారంభిస్తామని ఆయన తెలిపారు. లింగోజిగూడ లో అభివృద్ధి పనులన్నీ చేశామని దాదాపు నాకు ఇంకా ఒక 10 నెలల సమయం ఉన్నదని అండర్ డ్రైనేజ్ సిస్టమ్స్ కంప్లీట్ చేస్తామని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు లింగోజిగూడ ప్రజలు పాల్గొన్నారు.

# మొయినాబాద్ ప్రభుత్వ ఆసుపత్రి ప్రాగణంలో ఉన్న పురాతన మైసమ్మ దేవాలయంలో విగ్రహాలు మాయం



మొయినాబాద్ మార్చ్ 08 (నగర నిజం) : రాష్ట్రంలో దేవాలయాల పై వరుస దాడుల నేపథ్యంలో మొయినబాద్ లో విగ్రహాల మాయం పై హిందూ సంఘాల ఆగ్రహం,మొయినాబాద్ మున్సిపాలిటీ కేంద్రంలో గల ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్నటువంటి పురాతన మైసమ్మ దేవాలయంలో విగ్రహం లేకపోవడంతో చుట్టూ ఉన్నటువంటి బండలు తొలగించడంతో అక్కడికి బిజెపి నాయకులు, బజరంగ్ దళ్ కార్యకర్తలు చేరుకొని అక్కడ జరిగిన సంఘటనను గమనించి ఆసుపత్రి అధికారులను వివరణ కోరగా వారు నిర్లక్ష్యంగా సమాధానం ఇవ్వడం జరిగింది.దీంతో ఆగ్రహించిన హిందూ సంఘాలు ఆందోళన చేస్తామని హెచ్చరించారు సంఘటన జరిగిన ప్రాంతంలో ఆలయాన్ని నిర్మించాలి, ఈ విధమైన ఘటనలు జరగకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని లేదంటే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని హెచ్చరించడం జరిగింది.ఈ ఘటన పై స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు ఇవ్వడం జరిగింది, పోలీసులు దర్యాప్తు చేస్తామని తెలిపారుఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు శ్రీకాంత్, బిజెవైఎం రాష్ట్ర ట్రేనింగ్ సెల్ కన్వీనర్ చిలుకూరి సుదీంద్ర, బజరంగ్ దళ్ జిల్లా గోరక్షా ప్రముఖ్ కాసుల సురేష్ గౌడ్, బాబు నాయక్, విక్రమ్ రెడ్డి,అభిలాష్ గౌడ్, ఎల్లేష్, హిందూ సంఘాల కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.

Edited & printed and owner,publisher aela purushotham,(Regd): H-No 11-21-890,Ntr Nagar,L.B nagar saroor nagar mandal,Rangareddy-Dist,500074, printed y.p.s publication H-No 11-21-890,Ntr Nagar,L.B nagar, saroor nagar mandal,Rangareddy-Dist,TELANGANA-500074, Editor aela purushotham.(H.O) : plot no:31,kuntloor road,Near hayathanagar,abdullapur mettu mandal,rangareddy dist,TELANGANA-501505,
RNI NO: APTEL/2013/54450.PH NO:8247467562 Email; nagaranijam@gmail.com.Whatsapp no : 8247467562,WEBSITE: WWW.NAGARANIJAM.COM.TELANGANA STATE